ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
డిస్ప్లే అయిల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు .. 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు } సెం.మీ. 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } (సర్‌ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక చందాలు	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-65	4-45

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 8 : సంచిక 15 * సికిందరాబాద్ 16.10.1967 సోమవారం * 4 పేజీలు : 10 పైసలు

యు. పి.లో ఏడుగురు మంత్రుల రాజీనామా

ప్రభుత్వానికి ప్రమాదం లేదని ముఖ్యమంత్రి చరణ్‌సింగ్ ప్రకటన

లక్నో, అక్టోబర్ 15 (యుఎన్‌ఐ)

ఉత్తరప్రదేశ్‌లో ఆరు పార్టీలు కలసి ఏర్పాటు చేసుకొన్న సంయుక్త విధాయకదళ్ మంత్రివర్గం నుండి ఎస్. ఎస్. పి., మితవాద కమ్యూనిస్టు పార్టీలకుచెందిన ఏడుగురు మంత్రులు నేడు రాజీనామా చేశారు.

ఈ రాజీనామాలపై రేపు సాయంకాలం ముఖ్యమంత్రులు ముఖ్యమంత్రిగదిలో సాయంకాలం ఆరుగంటలకు అందజేశారు.

రాష్ట్రపతి పాలన "రాజ్యవ్యతిరేక విధానాల"పు నిరసనగా అక్టోబరు 20వ తేదీన రాష్ట్రమంతటా ప్రదర్శనలు జరపాలని కూడా ఈ రెండు పార్టీలు నిర్ణయించాయి.

రాజీనామాలు చేసిన వారిలో నలుగురు శాసనసభ్యులు. వారిలో ముగ్గురు ఎస్.ఎస్.పి. వారు, ఇద్దరు మితవాద కమ్యూనిస్టు మిగతా ముగ్గురు [illegible] మంత్రులు. వీరిలో ఎస్.ఎస్.పి. [illegible] కమ్యూనిస్టు ఒకరు.

ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ మంత్రివర్గ విస్తరణతో మాట్లాడుతూ తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలని ఈ మంత్రులను తాను కోరలేనని స్పష్టంచేశారు.

ఎస్. ఎస్. పి. మంత్రులు తమ రాజీనామా పత్రాలలో ఉపయోగించిన పదజాలంపట్ల ఆయన తీవ్రఆక్షేపణ తెలియజేశారు.

ఈ మంత్రులు రాజీనామాచేసిన తరువాతకూడా తాను ప్రభుత్వాన్ని కొనసాగించగలనని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి ఈ రాజీనామాలను అంగీకరిస్తారని ఆయనకు సన్నిహితులైన వారిద్వారా తెలిసింది.

తమ ప్రతిపాదనలు మంత్రివర్గంనుండి వైదొలగిన తరువాత ఈ ప్రభుత్వానికి స్వతంత్రశాసనసభ్యులు, వర్గాలు అనే విషయంపై రెండు పార్టీలలో ఒక్కటికూడా ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు.

ఈ రెండు పార్టీలు పరస్పరంతో సంయుక్త విధాయకదళ్‌లో ఇక నాలుగుపార్టీలే ఉంటాయి. ఇవి ముఖ్యమంత్రిపార్టీ, జనతాకాంగ్రెస్, జనసంఘం, ప్రజాసోషలిస్టుపార్టీ, షెడ్యూల్డ్ కాస్ట్ పార్టీ.

విశాల ప్రాతిపదికపై వామపక్షాల ఐక్యసంఘటనను ఏర్పాటుచేయడంలో సహకరించ వలసిందిగా పి. ఎస్. పి. షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషను ఎస్. ఎస్. పి. మితవాద కమ్యూనిస్టుపార్టీలు కోరాయి.

పరిస్థితులు ఈ విధంగా పరిణమిస్తున్నప్పటికీ తమ ప్రభుత్వానికి వెంటనే ప్రమాదం ఏమీ లేదని ముఖ్యమంత్రి [illegible] ప్రభుత్వాన్ని కొనసాగించడానికే ముఖ్యమంత్రి చరణ్ సింగ్ జనసంఘం కృత నిశ్చయంగా ఉన్నట్లు కనిపిస్తున్నది. అసెంబ్లీ డిసెంబర్ 11వ తేదీవరకూ సమావేశం కాకుండునట పరిస్థితి వారికి అనుకూలంగానే ఉన్నది.

ఎ. ఎస్. పి., మితవాద కమ్యూనిస్టు పార్టీవాయకులు సంయుక్తంగా వైదొలగిన నిర్ణయం ప్రకారం రాజీనామా నివ్వడం జరిగిందని ఈ పార్టీలు ప్రకటించాయి.

రాజీనామాచేసిన ఎస్. ఎస్. పి. మంత్రులు: శ్రీ ప్రభునారాయణ్ సింగ్ (కార్మికశాఖ), శ్రీ ఆర్. ఎస్. వర్మ (అర్థికశాఖ) శ్రీ మంగళ్ దేవ్ విశారద్ (పబ్లిక్ వర్క్స్) ఉపమంత్రులు: శ్రీ ఆర్. పి. యాదవ్, అంతరామ జైస్వాల్, కమ్యూనిస్టు మంత్రి ఝూంఝుంజే రాయ్ (ఆహారశాఖ) ఉపమంత్రి (శ్రీ రుస్తమ్‌సాటిన్.

అసెంబ్లీలో పార్టీల బలాబలాలు

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలోని మొత్తం సభ్యుల సంఖ్య 423. సంయుక్త విధాయక్ దళ్‌లో ఇప్పుడు మిగిలిన నాలుగు పార్టీలు జనతాకాంగ్రెస్. జనసంఘం పి.ఎస్.పి., రిపబ్లికన్ పార్టీల సభ్యుల మొత్తం సంఖ్య 141.

కాంగ్రెస్ ఇండిపెండెంట్ సభ్యులు కూడా ఈ మంత్రివర్గాన్ని బలపరుస్తున్నారు.

ఇతర పార్టీల సభ్యుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి

కాంగ్రెస్ 187, స్వతంత్రపార్టీ 9 మితవాద కమ్యూనిస్టుపార్టీ 13. ఇండిపెండెంట్లు 14, ఎస్ ఎస్.పి 46 పోషలిస్టు 1. హిందూమహాసభ 1, అతివాద కమ్యూనిస్టు 1.

ఎస్. ఎస్. పి., మితవాద కమ్యూనిస్టు మంత్రుల రాజీనామాలవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించడానికై ముఖ్యమంత్రి సంయుక్త విధాయకదళ్ సమన్వయ సమితి అత్యవసర సమావేశాన్ని మంగళవారంనాడు ఏర్పాటు చేశారు.

దళ్ చీఫ్ విప్ శ్రీ ప్రభునారాయణ్ తివారీ (జనసంఘంతో నేడు సమాలోచనలు జరిపిన తర్వాత ముఖ్యమంత్రి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

దళ్ కార్యవర్గం [illegible] అనేరోజున [illegible] ఇప్పటికి [illegible] నిర్ణయపత్రం [illegible] అక్టోబర్ [illegible] తేదీ [illegible] అరగ [illegible] నున్నది.

ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ "అత్యవసర పరిస్థితుల దృష్ట్యా" తన కలకత్తా ప్రయాణాన్ని నేడు రద్దు చేసుకొన్నారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ ఆహ్వానంపై కలకత్తాలో జరుగనున్న బంగ్లాకాంగ్రెస్ సమావేశానికి హాజరు కావడానికై ఆయన నేటి రాత్రి బయలుదేరవలసి ఉన్నది.

ఎస్. వి. డి. గై కొన్న నిర్ణయాన్ని తాను గౌరవించడం లేదని ఎస్ ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. జోషి

(మిగతా 4వ పేజీలో)

లోహియా స్మృతిపై దర్యాప్తునకు మరో నాయకుని అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 15 (యు ఎన్.ఐ)

డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా మరణ కారణాలపై దర్యాప్తు జరిపించాలని సంయుక్త సోషలిస్టుపార్టీ కనీ దివంగత మరో నాయకుడు శిరాజ్ వారాయణ్ నేడు కోరారు. నిన్న శ్రీ మధులిమయే ఇలాటి కోరికే వ్యక్తపరచారు.

డాక్టర్ లోహియాకు జరిపిన చికిత్సలో డాక్టర్లు చేసిన తప్పుల జాబితా ఒకటి సిద్ధపరచి దాన్ని కేంద్ర హోంమంత్రికి ఆరోగ్యశాఖకు పంపినట్టు ఆయన చెప్పారు. ఈవిషయంపై దర్యాప్తు జరపడానికి ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న వైద్యనిపుణులకు మిషన్‌ను నియమించాలని ఆయన కోరారు.

పెల్లి గ్రస్త అస్పత్రి అధికారులుతగిన శ్రద్ధ తీసుకోలేదనిఆయనఆరోపించారు

ఈ నెలాఖరులో జనసంఘ మంత్రుల సమావేశం

రాజ్‌కోట్, అక్టోబర్ 15 (పి టి ఐ)

వివిధ రాష్ట్రాలకుచెందిన జనసంఘ మంత్రులు ఈ నెలాఖరులో భోపాల్‌లో సమావేశంజరిపి పరిస్థితి పరిశీలిస్తారని భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ నానా దేశ్‌ముఖ్ ఇక్కడ చెప్పారు

వివిధ రాష్ట్రాలమధ్య అత్యవసర వస్తువుల రవాణాపై కల నిర్బంధాల గురించి వారు ప్రత్యేకంగా పరిశీలిస్తారు.

పెక్కు సమస్యలపై భారత, బల్గేరియా ఏకాభిప్రాయం

సోఫియా అక్టోబర్ 15 (పిటిఐ)

వియత్నామ్ సమస్యపైన, పశ్చిమాసియాలో ఇజ్రాయిల్ దురాక్రమణపైన భారత బల్గేరియాల అభిప్రాయాలు ఒకేవిధంగా ఉన్నాయని బల్గేరియా ప్రధాని టోడార్ ఝువకోవ్ పి. టి. ఐ. విలేకరి టి. ఆర్ వాట్స్‌తో సంభాషణ టేపులో అన్నారు.

ఝువకోవ్ ప్రధాని ఇందిరాగాంధీతో ప్రపంచ సమస్యలపై తాను చర్చిలు జరిపారు. ఈ చర్చలకు చాలా ప్రాముఖ్యమున్నదని ఆయన అన్నారు: ఉభయ దేశాలమధ్య సాంకేతిక ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల మెరుగుదలకు ప్రధాని ఇందిరాగాంధీ బల్గేరియా పర్యటన తోడ్పడగలదని ఆయన అన్నారు.

సహకార వ్యవసాయ క్షేత్రం సందర్శన

సోఫియా అక్టోబర్ 15 (పి.టి ఐ)

గ్రామీణ ఇగ్నాటియెవోలోని సహకార వ్యవసాయ క్షేత్రాన్ని చూడటానికి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి ఉదయం వర్షంలోనిఆరోగ్యకేంద్రం నుండి సమీపాన లో వెళ్ళారు

జలేయా ప్రధాని టోడోర్ ఝువకోవ్ పత్రికలకు గ్రామీణ ఇగ్నాటియెవో వెళ్ళి అక్కడ శ్రీమతి ఇందిరాగాంధీకి స్వాగతం చెప్పారు.

సాయంకాలం వారిరువురు సోఫియా తిరిగి వచ్చారు.

ఆర్థిక వ్యవహారాలపై నేపాల్‌తో మొరార్జీ చర్చలు జరిపే సూచన

ఖాట్మండూ అక్టోబర్ 15 (యు.ఎన్.ఐ)

భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఈనెల 22 నుండి 24 వరకు నేపాల్‌లో పర్యటన జరిపినప్పుడు అక్కడి అధికారులతో ఆర్థిక వ్యవహారాలపై ముఖ్యమైన సంప్రదింపులు జరుపుతారని భావిస్తున్నారు.

ఈ పర్యటన సందర్భంగా శ్రీ దేశాయ్ నేపాల్‌కు కొత్తగా భారత సహాయాన్నే దైవ్వాగ్దానం చేయవచ్చు.

మీటర్‌గేజి లైన్‌పై రైళ్ళ రాకపోకలకు అంతరాయం

హైదరాబాద్, అక్టోబర్ 15 (యు యస్. ఐ)

సికిందరాబాద్ నిమిత్ లో మీటర్ గేజి లైన్‌పై ఒక రైలింజను పట్టాలు తప్పినందున సికిందరాబాద్ నుండి వెళ్లే మీటర్ గేజి రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగినది.

లోకల్ రైళ్ళను రద్దుచేశారు. ఈ లైన్‌పై అవరోధాలను తొలగించేపని సాగుతున్నది.

ఈ ప్రమాదంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులు రైల్వే ఆస్పత్రిలో చికిత్సచేశారు.

సురసండ్‌లో పోలీసు కాల్పులలో ఇద్దరి మృతి

దసరాఊరేగింపుపై దాడిని పురస్కరించుకొని రెండు వర్గాలమధ్య కొట్లాట

పాట్నా అక్టోబర్ 15 (పి టి. ఐ)

ముజఫర్‌పూర్ జిల్లాలోని సురసండ్ గ్రామంలో నేడు దౌర్జన్యమూకపై పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారని నేడిక్కడికి అధికారికంగా తెలియవచ్చినది.

దసరా ఊరేగింపుపై ఒకవర్గంవారు దాడి జరిపి కారణంగా ఆవాడు కొట్లాట జరిగినది. నేడు మళ్ళీ ఇరువర్గాలమధ్య కలహించుకోగా ముగ్గురు కత్తిపోట్లకుగురై మరణించారు

ఉద్రేకపూరితమైన గుంపు కొన్ని పూరి గుడిసెలకు నిప్పుటించగా పోలీసులు కాల్పులు జరిపారు. గాయపడిన వారి సంఖ్య తెలియదు.

(అల్లర్లకు గురించినవార తెలియగానే ముజఫర్‌పూర్ జిల్లా మేజిస్ట్రేట్ పోలీసు సూపరింటెండెంట్ ఇతర అధికారులు సురసండ్ వెళ్లారు

కుటుంబాలవారు నాటి కొట్లాటలో 9మంది గాయపడ్డారట ఇప్పుడు పరిస్థితి అదుపులో ఉన్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వ గట్టి బందోబస్తు చేసినది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఇప్పట్లో ప్రమాదంలేదు

ముఖ్యమంత్రి అజయ్‌కుమార్ ముఖర్జీ ఆశాభావం

కలకత్తా అక్టోబర్ 15 పిటిఐ)

పశ్చిమ బెంగాల్ లో ఏర్పాటైన ఐక్య సంఘటన ప్రభుత్వం మరికొంతకాలం పాటు కలికిక్కట్టుగాను సత్ప్రవర్తనగాను కృషిచేస్తుందన్న ఆశాభావాన్ని రాష్ట్రము ముఖ్యమంత్రి బంగ్లా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నేడువ్యక్తంచేశారు.

ఐక్యసంఘటనలో భాగస్వామిగా ఉన్న బంగ్లా కాంగ్రెస్ రాష్ట్రమహాసభకు శ్రీఅజయ్‌ముఖర్జీ అధ్యక్షత వహిస్తూ గడచిన ఏడు ఎనిమిది నెలలలో ఐక్యసంఘటన మంత్రివర్గ సభ్యుల మధ్య చిన్న పెద్ద విషయాలపై భిన్నాభిప్రాయాలు ఏర్పడినట్టు పేర్కొన్నారు. వేర్వేరు దృక్పథాలు ఆదర్శాలు కలిగి ఉన్న పెక్కు రాజకీయపార్టీల సభ్యులు కలసి పనిచేసే సమయంలో ఇలాంటి విభేదాలు తలెత్తడం సహజమన్నారు. ఇటువంటి తలెత్తిన కష్టనష్ట పరిస్థితులను మంత్రివర్గంలోని ఆయా పార్టీల ప్రతినిధులతో పరస్పర సంప్రదింపులు జరిపి తద్వారా అవాంతర పరిస్థితిని అధిగమించినట్టు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ తెలియచేశారు.

అగ్రశ్రేణి ప్రాంతాలకు పార్లమెంట్ సభ్యుల ప్రయాణం

న్యూఢిల్లీ అక్టోబర్ 15 యు ఎన్ ఐ

భాషలా తరతరం అగ్రశ్రేణి స్థావరాలను సందర్శించడానికి 12 మంది పార్లమెంట్ సభ్యులు నేడు ఇక్కడి నుండి బయలుదేరి వెళ్లారు.

రష్యా పర్యటనకై కేంద్ర విద్యామంత్రి మాస్కో పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (పి టి ఐ)

సోవియట్ ప్రభుత్వ ఆహ్వానంపై కేంద్రవిద్యామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ రష్యా పర్యటనకు నేడు మాస్కో వెళ్ళారు. అయన కాన్పెరెన్స్, సెమినార్‌లను కూడా సందర్శిస్తారు.

ఈపర్యటనలో ఆయన సోవియట్ యూనియన్‌లోని పైన్సు అకాడమీలు యూనివర్సిటీలు పాఠశాలలు వ్యవసాయసాంకేతిక విద్యాసంస్థలు సాంస్కృతిక కేంద్రాలను కూడా చూస్తారు.

20వ తేదీనుండి సమ్మెకు సింగరేణి కార్మికుల నిర్ణయం

కొత్తగూడెం, అక్టోబర్ 15 పిటిఐ

సింగరేణి కాలరీల యాజమాన్య వేజ్‌బోర్డు సిఫార్సులను అమలు పరచనందుకు నిరసన ప్రకటిస్తూ 40 వేల మందికి పైగా బొగ్గుగని కార్మికులు ఈనెల 20వ తేదీ సమ్మెచేస్తున్నట్టు సింగరేణి గ్రూప్ గనుల కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి నేడు ఇక్కడ ప్రకటించింది అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతో ఇటీవల ఏర్పాటైన సంయుక్త కార్యాచరణ సమితి వేజ్‌బోర్డు సిఫార్సులు అమలుకోసం కాలరీయాజమాన్యంతో జరిపిన సంప్రదింపులు విఫలమయ్యాయి

పార్టీక ప్రణాళికల అమలుకు సమితి సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ అక్టోబర్ 15 (యుఎన్ ఐ)

వర్తమాన రాజ్యాలు తమ అభివృద్ధి కార్యక్రమాలను పార్టీక ప్రణాళికల ద్వారా చేపట్టాలని పార్టీక రాజ్యాల సమితి పరిశీలక బృందం సిఫార్సు చేసినది

1966 సంవత్సరంలో ప్రపంచ ఆర్థిక వ్యవహారాల సర్వేలో ఐక్యరాజ్యసమితి ఆర్థిక సాంఘిక వ్యవహారాలశాఖ ఈ సిఫార్సును చేసినది. పార్టీక ప్రణాళికలు ఉంటేనే బడ్జెట్ అంచనాలను సరిగా వేసుకోడానికి, ఒడుదుడుకులు ఏర్పడ్డప్పుడు సర్దుబాటు చేసుకోడానికి వీలవుతుందని ఆ శాఖ అభిప్రాయపడినది. పథకాలను పూర్తి చేయడంలో అలసత్వం తగ్గించాలని వర్తమానదేశాలు ఇప్పుడు చేస్తున్న ఖర్చును అదుపులో పెట్టి క్రమబద్ధం చేయాలి పన్నుల వ్యవస్థ పొదుపును ప్రోత్సహించే విధంగాను వినియోగాన్ని తగ్గించే విధంగాను ఉండాలి. పొరపాటుగా ఉన్న వస్తువును పొదుపుగా వాడుకోవాలి.

కాశ్మీర్, చండీఘర్, భాక్రానంగల్ లూధియానా ఢిల్లీ, ఆగ్రాల సందర్శనకై ప్రత్యేక యాత్ర

ప్రత్యేక రైలు హైదరాబాదు నుంచి 1967 అక్టోబరు 20వ తేదీన బయలుదేరి 1967 నవంబరు 5వ తేదీన తిరిగి వస్తుంది.

ప్రత్యేక రైలులో 600 మంది యాత్రికులకు ఏర్పాటు వున్నాయి అదనంగా డబ్బు చెల్లించినవారికి మూడవ, తరగతి స్లీపింగ్ బర్త్‌లు లభిస్తాయి ఇవి పరిమితంగా కలవు.

భోజనాలు వసతి భోజనం దర్శనీయ స్థలాల సందర్శనకు అయ్యే ఖర్చులతో సహా యీ పూర్తి యాత్రకు ఒక వ్యక్తికి రూ. 400 లు స్లీపరు ఒక్కంటికి ఎనభై రూపాయలు అదనం.

1967 అక్టోబరు 17వ తేదీ సాయంత్రం 5.00 గంటలవరకు బుకింగ్ తెరిచి వుంటుంది.

సీట్లు రిజర్వేషను, ఇతర వివరాలు తెలుపవలసి వేర్కొన్న నామినీ సంప్రదించండి:—

రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రం
పౌర సంబంధ సమాచార శాఖ హైదరాబాదు

ఆంధ్ర ప్రదేశ్‌లోని ఇతర జిల్లాలోనూ గల సమీప జిల్లా పౌర సంబంధాధికారి

వైరెక్టర్
పౌర సంబంధ సమాచార శాఖ,
హైదరాబాద్.

శాసనసభ్యులు పార్టీ మారడం పట్ల సభాపతుల ఆందోళన

న్యూఢిల్లీ అక్టోబర్ 15 యుఎన్ఐ)

శాసనసభ్యులు పార్టీ మారడంవల్ల సభాపతుల 8వసమావేశం విచారాన్ని ప్రకటించినది.

సభ్యులు పదేపదే పార్టీలుమార్చడం ప్రజాస్వామ్య వ్యవస్థపునాదిని దోహదం చేయదని సమావేశం ప్రకటించినది.

గవర్నర్ ప్రసంగం

శాసనసభల సమావేశాలలో గవర్నర్లుచేసే ప్రసంగాలను ఏకారణంచేతనైనా గవర్నర్ రానప్పుడు స్పీకరో, ఎగువసభ అధ్యక్షుడో చదివే సంప్రదాయాన్ని విరమించాలని ఈ సమావేశం నిర్ణయించినది.

సభాపతులు ఏ రాజకీయపార్టీ అనుకూలురైనవారి ఉండాలన్న సూచనను ఈ సమావేశం అంగీకరించలేదు.

శాసనసభ్యుల హక్కుల కోడీకరణను ఈ సమావేశం వ్యతిరేకించినది. వీటిని సంప్రదాయబద్ధంచేయటమే సముచితమని అభిప్రాయపడినది.

ప్రతిపక్ష నాయకుని హోదా

శాసనసభలలో ప్రతిపక్షనాయకుని హోదాకు, వేతనాలు ఏమిటో నిర్ణయించడానికి సమావేశం ఒక ఉపసంఘాన్ని నియమించినది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడు పదవి ఉప సభాపతిపదవి ప్రతిపక్షపార్టీలకు అప్పగించేట్టు ఒక సంప్రదాయం ఏర్పరచుకోవాలని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు.

పార్టీ వాయకులు సభాపతితో సమావేశమైతే శాసనసభలలో క్రమశిక్షణను నెలకొల్పడం సులభమవుతుందని పలువురు సభాపతులు అభిప్రాయపడ్డారు.

అస్సాం గవర్నర్‌గా బి. కె. నెహ్రూ

గౌహతి, అక్టోబర్ 15 (యు ఎన్ ఐ)

అస్సాం కొత్త గవర్నర్‌గా శ్రీ బి. కె. నెహ్రూను నియమించాలన్న కేంద్ర నిర్ణయం పట్ల అస్సాం ప్రభుత్వ హర్షాన్ని ప్రకటించిన శ్రీ నెహ్రూ వస్తువులు అమెరికాలో భారత రాయబారిగా ఉన్నారు.

జేబులో సారాభట్టీ

జైపూర్, అక్టోబర్ 15 (సహెస)

జేబులో పెట్టుకొనడానికి వీలైన సారాభట్టీ కొనడానికి స్థానిక డాక్టర్ ఒకరు తయారు చేశారు. ఈ భట్టీలో ఎనిమిది గంటల కాలంలో నలుగురికి సరిపోను సారా తయారుచేయవచ్చు.

16 సంవత్సరాల వయస్కుడైన ఆ డాక్టర్ ఈ భట్టీలు తయారుచేసి "రోగులకు మద్యం అమ్మడమేకాక, సారా తయారీలో తర్ఫీదుకూడా ఇచ్చాడు.

284 మంది పురుషులు, ఏడుగురు స్త్రీలు ఇలాటి వారి జాబితాలో ఉన్నారు.

మణిపూర్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వం పడిపోయే పరిస్థితి

ఇంఫాల్, అక్టోబర్ 15 (యు.ఎన్.ఐ)

ఇప్పటికి రెండుసార్లు వాయిదాపడిన మణిపూర్ అసెంబ్లీ అత్యవసర సమావేశం నేడు జరిగినప్పుడు, మూడు రోజుల క్రితమే ఏర్పడిన ఐక్యసంఘటన మిశ్రమ ప్రభుత్వం కాంగ్రెస్ సభ్యులను ఎదుర్కొని సంక్షోభ పరిస్థితి ఏర్పడినది.

ఐక్యసంఘటన ప్రభుత్వంపై నేటి సమావేశంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్టు కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ చరిత్ర పార్టీ నాయకులు [illegible] సింగ్ ప్రకటించారు. తమ అవిశ్వాస తీర్మానం తప్పక నెగ్గగలదని ఆయన అన్నారు.

మణిపూర్ అసెంబ్లీలో కాంగ్రెసుకు ఐక్యసంఘటనకు సమానసంఖ్య ఉన్నది. ఇరువర్గాలలో ఒక్కొక్క 30 మంది సభ్యులు ఉన్నారు. అసెంబ్లీ స్పీకర్ కూడా ఐక్యసంఘటనకు చెందిన వారే. ఇంఫాల్‌లో ఐక్యసంఘటన అధ్యక్షుడు [illegible] సమావేశంలో ఆయన ఇటీవల [illegible] సమావేశమైన పోట్లు పట్టిన సంఘర్షణలలో తప్ప సభాపతి పోటు తయారుకాని నిలువలేదు. చివరిక్షణంలో అసహ్యమైన పరిణామాలేవైనా సంభవిస్తే తప్ప లేనిపక్షంలో కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం ఒక పోటు మెజారిటీతో గెలవడం తథ్యం.

అయితే అసెంబ్లీ సమావేశాన్నిమరో నెల వాయిదా వేయవచ్చునని అక్కడి [illegible] వారు భయపడుతున్నారు.

అవిశ్వాస తీర్మానం నెగ్గిన పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఏమి చేస్తుందనేది ఇంకా స్పష్టం కాలేదు.

అష్టసభ్య సమన్వయ సంఘం ఏర్పాటు

ఇంఫాల్, అక్టోబర్ 15 యుఎన్ఐ

వివాదాలు సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రభుత్వానికి సమయోచిత సలహాలు ఇవ్వడానికిగాను అధికారపార్టీ అయిన ఐక్యసంఘటనకు చెందిన ఎనిమిదుగురు సభ్యులతో నేడు ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ విషయాన్ని ఐక్యసంఘటన ప్రతినిధి ఒకరు ప్రకటించారు సమన్వయ సంఘం మంత్రివర్గానికి అవసరమైనంత అధికారాలు కలిగి ఉంటుందని ఆయన చెప్పారు. ఐక్యసంఘటన వాయకులు పాలనపరమైన సమన్వయసంఘం అధ్యక్షులుగా ఉంటారు. ముఖ్యులు ఇంఫాల్ లాంబులింగ్ నియోజకవర్గం నుండి ఎన్నికయిన వాయకులు అధ్యక్షులుగా తదితరులు సభ్యులు.

మా 16 వ ప్రదర్శనీ

పంజాగుట్టలో

నిజామ్ ఆస్పత్రి ఎదుట

నేడే ఉదయం 11.00 గంటలకు

ప్రారంభిస్తున్నారు. రెండు రోజులు సందర్శించవచ్చు

ఏ రోజు టికెట్లు ఆ రోజే సినిమాలకన్నా, విజ్ఞానం సంగతేమో చదివేవారు కూడా గమనించండి.

ఫ్యాషన్స్ [రజిస్టర్డ్]

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

హెడ్ ఆఫీసు [illegible] సికింద్రాబాద్
ఫోన్ 40027, 73813

విజ్ఞాన సముపార్జనకు విద్యార్థుల కృషి

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి: తిరుపతి కళాశాల నూతన భవనాలకు ప్రారంభోత్సవం

తిరుపతి, అక్టోబరు 15 (పి.టి.ఐ)

దేశంపట్ల తాము నిర్వర్తించవలసిన బాధ్యతలను గుర్తించి విద్యార్థులు, విద్యార్థినులూ విజ్ఞాన సముపార్జనకు కృషిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధించారు.

కళాశాల భవనాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం మొన్న రాత్రి ఇక్కడ ప్రసంగిస్తూ ఆయన పై విధంగా ఉద్బోధించారు.

మేధావులే నాయకత్వం వహించాలి కాబట్టి విశ్వవిద్యాలయాలలో చేడు విద్యనభ్యసిస్తున్న యువకులు, యువతులూ ఆ బాధ్యతనాన్ని గుర్తించి దేశ సేవకై విజ్ఞానాన్ని సముపార్జించాలని ఆయన అన్నారు.

ఆ సభకు వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు ఇటీవల సమ్మెచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకూ, వెనుకబడిన తరగతుల వారికీ స్కాలర్ షిప్పులు, కన్సెషను మంజూరు చేస్తున్నప్పుడు ఫీజు తగ్గింపునకై సమ్మె చేయవలసిన అవసరం ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. సరియైన కోర్సై అమలుచేయడానికి గాంధీ సూచించిన మార్గాలను అనుసరించాలని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి సేసారు.

దౌర్భాగ్యానికి దారితీసే ఆందోళనా పద్ధతులకు ప్రభుత్వం గానీ సమాజపక్షపాతి తీర్మానం చేసే ఎక్కువ నిలువ ఉంటుంది అని ఆయన చెప్పారు.

తిరుపతి దేవస్థానం ట్రస్టీల బోర్డు చైర్మన్ శ్రీ పి. ఎస్ అప్పారావు వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వామనరావు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

బాలెంల సహకార అధ్యయన మండలి

సూర్యాపేట అక్టోబర్ 15

నల్లగొండ జిల్లా సూర్యాపేట, పంచాయతీ సమితి బాలెంల గ్రామ నివాసారి పథ కార్యాలయ ఆవరణలో గ్రామ అధ్యయన మండలిని సహకారసంఘాల జాయింటు రిజిస్ట్రారు శ్రీ కె సూర్యనారాయణ ఇటీవల ప్రారంభించారు ఈ సభకు శ్రీ గార్లపాటి మట్టారెడ్డి అధ్యక్షత వహించారు.

సభ నిర్వాహకుడు, నల్గొండ జిల్లా సూర్యాపేట యూనిటుసహకారంవిద్యా బోధకులు శ్రీ మధుసూదనరావు అధ్యయనమండలి ఆశయాలు దాని నిర్వహణా పద్ధతులను వివరించిరి.

శ్రీ కె. సూర్యనారాయణ తమ ప్రారంభోపన్యాసంలో వివిధ సహకార సంఘాలు ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి ప్రముఖ పాత్ర వహించుచున్నవనియు, గ్రామ అధ్యయనమండలులు సహకార సమస్యలపై శాస్త్ర, వివిధ గ్రామ సమస్యలను పరిష్కరించుటలో ప్రజా జీవితాలలో విజ్ఞాన బాధ్యత నిర్వహించుచున్నవనియు వివరించి చెప్పారు.

ఈ అధ్యయన మండలికి కార్యదర్శిగా శ్రీగార్లపాటి మట్టారెడ్డి, గ్రూప్ లీడరుగా శ్రీ మందడి పిత్తి రెడ్డి, గ్రూప్ డిప్కీపర్ లీడరుగా శ్రీ రాజమందర్శన రావు ఏకగ్రీవముగా ఎన్నికైరి.

ఈ అధ్యయన మండలి రైతులకు సహకారంలో రహస్యమైన ఎరువులు అందించుట, అధికాదాయోత్పత్తికి వినియోగించిన అప్పులు తిరుగుటవంటి ప్రధాన సమస్యలను చర్చించి పరిష్కరించుటకు, ప్రతి నెల 15వ తేదీన మండలి సమావేశం జరుపుటకు తీర్మానించనైనది.

శ్రీ జి. రంగయ్య కోటేశ్వరరావు (నల్లగొండ) బమ్మ యూనిట్ సహకార విద్యాబోధకులు శ్రీ మహమ్మద్ సమద్ సాహెబ్, సూర్యాపేట పంచాయతీ సమితి సహకార సంఘాల సీనియరీ ఇనస్పెక్టరీ ఈ సమావేశములో పాల్గొన్నారు.

జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ సూర్యాపేట ప్రాంచి తరపున శ్రీ విజయయ్య సభికులకు అభిన దనములు చెప్పారు.

సోమవిలాండ్ సంక్షేమ శాఖ డైరెక్టర్ భద్రాచలం సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, అక్టోబరు 15

అఖిల భారతదేశంలోని సోమాలి లాండ్ సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ ఇమం. జామయిన్ భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలలో పర్యటిస్తూ గత వారం చివరివారంలో యిచ్చట కు విచ్చేసిన సందర్భంలో ఆయన శ్రీ రామదేవాలయాన్ని దర్శించారు. ఇచ్చట నిర్మించబడిన కళ్యాణ మండపాన్ని చూచి దాన్ని నిర్మించినబిల్వాచార్యుని అనేకంగా అభినందించారు.

తరువాత శ్రీ జామయిన్ పాల్గొనూరంలో అడవులలోయున్న కొన్ని గిరిజన గ్రామాలను సందర్శించి, వారి యొక్క జీవనాన్ని వారి చరిత్రను గూర్చి అడిగి తెలుసుకున్నారు.

ధర్మారం యువజన సంఘభవన ప్రారంభోత్సవం

నిజామాబాదు అక్టోబర్ 15

నిజామాబాదు జిల్లా ధర్మారం గ్రామంలో యువకులు పర్యవచుకున్న యువజనసంఘ కార్యాలయానికి యువజన కార్మిక నాయకులు శ్రీ అన్నెవారాయణరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందు సంఘ ఆఫీసు ఆవరణలో యువజన పతాకాన్ని శ్రీ ఎం. రామస్వామి ఎగురవేశారు.

రెండువేల మంది స్త్రీ పురుషులు హాజరైన బహిరంగ సభకు శ్రీ మండవ వెంకటామయ్య అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు అన్నె వారాయణరావు ఎం. రామస్వామి, కె వెంకటేశ్వర్లు మండవ వెంకట్రామయ్య బాల కృష్ణ ఉపన్యసించారు.

సభానంతరం శ్రీ కొడాలి గోపాలరావుగారి "కొడుకులు కోడళ్ళు" నాటకం ప్రదర్శింపబడింది

సంఘ కార్యదర్శి శ్రీ బాలకృష్ణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

అంచనాల సంఘం సమావేశాలు

హైదరాబాదు అక్టోబర్ 15

అంచనాల సంఘం సమావేశాలు శాసనసభా భవనాలలోని కమిటీ గదిలో ఈనెల 16, 17, 18, 19, 20వ తేదీలలో జరుగుతాయి. 1966 67, 68వ సంవత్సరానికి చెందిన తరహా సవరణలు. డైరెక్టర్ శాఖలకు సంబంధించిన బడ్జెటు అంచనాలను ఈసందర్భంలో పరిశీలిస్తారు.

అక్టోబర్ 16వ తేదీ సోమవారం శిక్షణలు సంస్థలు శాఖ అధికారులతో చర్చలు (ప్రత్యేక సమావేశాలు)

అక్టోబర్ 17వ తేదీ మంగళవారం 11 గంటలకు చిన్నతరహా పరిశ్రమల సహకారాలను గురించి పరిశ్రమల అధికారులతో చర్చలు. పారిశ్రామిక సమితి

అక్టోబర్ 18 తేదీ ఉదయం 11 గంటలకు పట్టణాభివృద్ధి, రెవెన్యూ మంత్రిత్వశాఖతో పట్టణాభివృద్ధి వ్యవసాయ శాఖల అధికారులతో చర్చలు.

అక్టోబర్ 19వ తేదీ ఉదయం 11 గంటలకు పరిశ్రమలు, రవాణాయితీ శాఖ అధికారులతో చర్చలు.

నారాయణపల్లి వద్ద లారీ ప్రమాదం

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట అక్టోబర్ 15

విజయవాడ-హైదరాబాద్ రోడ్ పై నారాయణపల్లి సమీపంలో నిలచిఉన్న ఒక లారీని వెనుకనుండి వస్తున్న మరొక లారీ ఢీకొనగా లారీ అదుపు తప్పి పోయింది. లారీలో ఉన్న పాలకి స్వల్పంగా గాయాలు తగిలాయి. పోలీసు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

సైనిక సిబ్బందికి సమగ్ర శిక్షణ

భారతీయ సైన్యంలో అధికారులైతే చేరి ఐదారు సంవత్సరాలయితే సేమి ముక్కాకలు తిరిగినవారుగా ఎటువంటి పరిస్థితులలోనయినా ఎదుటి ఉన్న ప్రదేశాలలోనయినా తమతమ విధులను నిరాఘాటంగా నిర్వర్తించ గలిగేట్టుగా చేయడానికి అనువయిన శిక్షణ ఇవ్వడానికి ఈనాడు కృషిజరుగుతూంది సాయుధులుగానూ నిరాయుధులుగానూ, ఇతరులతో కలసి ఒక జట్టుగానూ ఒక్కొక్కరు విడిగానూ ఎలాంటి పరిస్థితినయినా తట్టుకుని నిలబడ గలిగేందుకు తగిన తర్ఫీదును వారికివ్వడమవుతున్నది.

శిక్షణ అన్నది ఈ నాడు కేవలం తరగతులలో పేర్కొన అశాకూ, సమూహాల సాయంతో జరిపించే అభ్యాసాలకూ పరిమితం చర్చలకూ మాత్రమే పరిమితమైనదేమీ కాదు. 1962 తర్వాత ఈ పద్ధతులు వెనకబడిపోయినవి. ఇప్పుడు యుద్ధమంటూవస్తే పరిస్థితులు ఏవిధంగా ఉంటాయో అదే పరిస్థితులను సృష్టించి, ఆయా సందర్భాలలో సైనికులు ఏయే చర్యలు చేపట్టాలో ప్రత్యక్షంగా ఎరుక పరుస్తున్నారు యుద్ధ అంటే ఏమిటో "చవిచూపించుట" అవుతున్న దన్నమాట ఇలాంటి తర్ఫీదు మూలంగా మన సైనికాధికారులూ, జవానూ, ఎంతగానో ప్రయోజనం పొందుతున్నారు ఇటీవల ఈ యుద్ధాన్ని చవిచూపించే శిక్షణను మరింత ముమ్మరంగా వాస్తవికంగా ఇస్తున్నారు. అసలు యుద్ధరంగంలో తట్టుకునేదే వేర్వేరు పరిస్థితులనే, ఇక్కడ కూడా అవసరమున్నంతవరకూ కల్పిస్తూ ఉన్నారు. తర్ఫీదుపొందే జవాన్లూ, అధికారులూ తలదాచుకునేందుకు నేలలో తవ్వుకుని కూర్చున్న గోతులకు అతిసమీపంలోనే శతఘ్నులు పేలుతున్నాయి. ఒక మోతాదుకు మించకుండా అపాయకరమైన పరిస్థితులనే సృష్టిస్తున్నారు. దరిమిలా అసలు యుద్ధం అంటూజరిగితే దేదరిపోకుండా ధైర్యంగా నిలబడి పోరునల్పేందుకు ధీటుగా, రణరంగంలో వినిపించే భయానకమైన శబ్దాలనూ, కనిపించే దృశ్యాలనూ, చూపు కన్పించకుండా చేసేటంత ధృఢమయిన పొగనూ, ప్రజ్వరిల్లుతూ పేలుళ్ళ ఫలితంగా కలిగే ప్రకంపనాలనూ, ఇంకా ఇలాంటి పరిస్థితులను శిక్షణ సమయంలోనే కల్పిస్తున్నారు.

వాస్తవిక దృష్టితో ఇప్పే ఈ రకమైన శిక్షణ నివ్వటమేకాక, జవానూ, అధికారులూ, స్వశక్తిపై ఆధారపడటానికి, శత్రువుమీద ఎదురు దెబ్బ తీయడానికి, పరిణయిన గమ్యాలు లేనప్పుడు జంతువుల సహాయంతోనో పిపుమీద పెట్టుకునో అత్యవసరమైన అయుధాలనూ ఇతర సామగ్రిని చేరవేయడానికి వాగా అలవాటు పడేట్లుకూడా శ్రద్ధ వహిస్తున్నారు. శకటాల సహాయం లేకుండానే రణరంగంలో రాకపోకలు సాగించడానికి సైనికులు అలవాటుపడేట్లు చూడటమే ఇక్కడ ఉద్దేశం.

ఉన్నతి ప్రదేశాలలో శిక్షణ

హిమాలయసర్వతపంక్తుల పరిరక్షణ బాధ్యతను పురస్కరించుకుని మనసైనిక శిక్షణాధ్యక్షత ఒక కొత్త పోకడపోవలసి వచ్చింది. సూమూలుగా పంజాబ్ రాజస్థానాలలోని పర్వత ప్రదేశాలలోనూ ఎడారి ప్రాంతాలలోనూ ఇచ్చే శిక్షణ కాక, జాగా ఎత్తైన పర్వత ప్రాంతాలలో, దట్టమయిన మంచుతో కప్పబడిన రాళ్లమీదనూ, చెట్లు పుట్టలు అనుద్యమగా ఎడుకలను కొరికివేసే చలిలోనూ హిమాలయ పర్వత ప్రాంతాలలోని దుర్గమమయిన స్థితులకు మన సైనికులు అలవాటుపడి రాటు తేలేటుకు అనువయిన చర్యలు తీసుకుంటున్నారు ఘట్టాలవారిగా. అంత యెత్తున ఉండి సైనిక విధులను నిర్వహించడానికి సంబంధించి ఎన్నో పరిశోధనలు జరుగుతున్నారు కూడా. ఈ పరిశోధనల ఫలితాలను పురస్కరించుకుని, ఇచ్చే శిక్షణలోనూ అక్కడ ఉపయోగించే ఆయుధాలు ఇతరసామగ్రిలోనూ తగుమార్పులను ప్రవేశపెడుతున్నారు.

నిరాయుధ సమరం

ఆయుధాలను ఉపయోగించకుండానే శత్రువు మీద దెబ్బతీయటలోనూ, చాటుమాటుగా వెళ్ళి శత్రువు పైజరిపి కాకు పరిచి అటకుండా బోవటంలోనూ రూడా తర్ఫీదు ఇస్తారు. ఉండే ప్రదేశాల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని శిక్షణ ఇచ్చేటప్పుడు ఆయుధాలతో యుద్ధం, నిరాయుధులతో యుద్ధం, ధైర్యంగా వ్యవహరించడం ఎలాగో అక్కడ నేర్పుతారు. గస్తీ దిండులను నిర్వర్తించేవారికీ, శత్రువుతో జాగోజాహీ తలపడివచ్చే వారికీ ఈ రకమైన శిక్షణ మరీ అవసరం అవుతుంది.

ఇదంతా దేహబలం, సహనం, గుండె ధైర్యం ఎలాంటి వాతావరణ పరిస్థితులు నయినా తట్టుకోగలశక్తి అవసరం కలిగిన కాలం ఆయుధాలను నేర్పుగా ఉపయోగించడంతోపాటు, వారున్న సరిపరిస్థితులలోని సేవాస్వరూప స్వభావాలూ కనుగుణంగా, ఆయుధాలపట్ల సాధ్యమైనంత హెచ్చు వ్యయోజనం పొందగలగట మెలాగోకూడా సైనికులు తెలుసుకుని ఉండాలి.

ధైర్యంతో, శౌర్యం చేసుకుని, ప్రమాదాలకు సహితం సిద్ధపడి కార్యాచరణకు పూనుకోవడంలో యువకులైన సైనికాధికారులకు ప్రోత్సాహమిస్తున్నారు. ఇదంతా తగ్గట్టుగానే శిక్షణను రూపొందిస్తున్నారు.

సాంకేతిక శిక్షణ

సైన్యంలో అధికారులుగా ఎన్నికై శిక్షణ పొందేవారి విషయంలో విద్యాలోధనా స్థాయిని అంతకంతకూ పెంచుతున్నారు సాంకేతిక విజ్ఞాన రంగంలో ప్రమాణాలు పెరుగుతూ, అంతకంతకు మరింతమైన ఆయుధాలూ ఇతర పరికరాలను, సైన్యంఉపయోగిస్తుండవలసి రావటం మూలాన, అధికారులకు విజ్ఞాన శాస్త్ర ప్రధానమయిన చక్కటి విద్య లోపించడం అవసరమవుతున్నది.

పాఠశాలవుమన స్థాయిన్ని విడవాడ గల్గింది మన సైన్యం. ఎన్నెన్నో కొత్త విషయాలనూ, యథార్థాలనూ యుద్ధతత్రాలను గురించి ఇప్పుడు మన సైనిక సిబ్బంది తెలుసుకుంటున్నారు, ఇతర దేశాలకు అందులోనూ ముఖ్యంగా మన పొరుగుదేశాలకు చెందిన సైన్యాలు అవలంబిస్తూన్న విధానాలను కూడా అకళింపు చేసుకుని, అందుకను గుణంగా మన శిక్షణా కార్యక్రమాన్ని తీర్చి దిద్దుకుంటున్నాము.

గతకాలంలో సాంకేతిక శిక్షణగురించి మనకు తెలిసినది బహుస్వల్పం. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. దేశంలో లభ్యమయ్యే సాధన సంపత్తి సాయంతో సాంకేతిక శిక్షణతోపాటే రకరకాల శిక్షణకు సౌకర్యాలను విస్తృత పరుచుకుంటున్నాము. ఏవో కొన్నిరకాల ప్రత్యేక శిక్షణ కోసం మాత్రమే, మన సైనికాధికారులను, విదేశాలకు పంపుతున్నాము.

మనం ఇస్తూన్న శిక్షణ ఏ విధంగా ఉంటున్నదో, శిక్షణా విధానాలు ఎంతవరకూ ఫల ప్రదమవుతున్నాయో తెలుసుకోడానికిదళాలవారిగా అభ్యాసపూర్వకమైన సైనిక చర్యలను నిర్వహించి చూస్తున్నాము. ఈ సందర్భంలో తెలుసుకున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని, అవసరమైన మెరుగులు దిద్దుతున్నారు.

నర్సంపేటలో అల్లర్లు అరికట్టాలని గూడూరు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

నర్సంపేట అక్టోబర్ 15

వరంగల్ జిల్లా నర్సంపేటలో ఈ మధ్య అల్లర్లు ఎక్కువయినాయి. కొందరు పనిపాటలు లేక తుంటరి తనంగా వ్యవహరిస్తూ రకరకాల అల్లర్లుచేస్తూ అమాయక ప్రజలను భయపెట్టుచున్నారు. ఈనిరర్థమైన అరాచకాలకు పాల్పడేవాళ్ళను అదుపులో పెట్టాలని, ఇటీవల ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఈఅల్లర్లిని అరికట్టడంలో అదుపులో పెట్టేవిషయంలో మరికొంత ఉధృతం కావలసిన ప్రాంతాలలోని ప్రజలు భయభ్రాంతులతో మెలగవలసి వస్తున్నదని పేర్కొనటమే ఈచర్యలకు ఆధారమని పెట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని శ్రీ జనార్దన్ రెడ్డి అభ్యర్థించారు.

బకింగ్‌హామ్ ప్యాలెస్ గేట్లను ఢీకొన్న లారీ

లండన్, అక్టోబర్ 15 (రాయిటర్)

ఎలిజబెత్ రాణి నివాస భవనం బకింగ్ హామ్ రాజ ప్రాసాదంలోకి ఒక లారీ దూసుకొని వచ్చినందున ప్రాసాదం ప్రవేశ ద్వారాలు దెబ్బతిన్నవి.

దీనికి కొద్ద విసుపాలు పూర్వం ఈ లారీని ఎవరో జాడ తెలియని వ్యక్తి అపహరించాడని డైరెక్టరును అరెస్టు చేసామని పోలీసులు చెప్పారు.

మహారాణిని దర్శించడానికై ఈ డైరెక్టరు ఈ విధంగా చేసాడన్న వదంతులను పోలీసులు ఖండించారు ఎలిజబెత్ రాణి ఇక్కడ లేరని ఆమె ఇప్పుడు స్కాట్లండ్‌లో ఉన్నారని వారు చెప్పారు.

సామర్లకోట మున్సిపల్ చైర్మన్‌గా నారాయణమూర్తి

కాకినాడ అక్టోబర్, 15 పి.టి.ఐ

సామర్లకోట మున్సిపల్ చైర్మన్‌గా అసెంబ్లీ సభ్యుడు శ్రీయం. నారాయణమూర్తి ఎన్నికైనారు.

ఆయనకు 14 వోటుగా ప్రత్యర్థి శ్రీ వై. పద్మరాజుకు పదివోటు వచ్చాయి.

మితవాద కమ్యూనిస్టులకు ఈఒక్క మున్సిపాలిటీలోనే పూర్తి మెజారిటీ వచ్చింది.

నగరంలో పాణిని వ్యాకరణ కళాశాల ఏర్పాటుకు నిర్ణయం

సరళ తమ సంస్కృత సమితి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 15

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నగరంలో పాణిని విశ్వవ్యాకరణ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సరళ తమ సంస్కృత ప్రచార సమితి ప్రకటించినది.

నగరంలోని అన్ని పాఠశాలలోను సరళ తమ సంస్కృత ఉచిత తరగతులు నిత్యహింజాలని కూడా సమితి నిర్ణయించినది.

మహాబూబ్ కాలేజి హైస్కూలులో సమితి నిర్వహించిన సరళ తమసంస్కృత శిక్షణ పొందిన 40 విద్యార్థులకు విద్యా మంత్రి శిక్షణానుపులు చేయడం యోగ్యతా పత్రాలు బహూకరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో సమితి మేనేజింగ్ కమిటీ యానిర్ణయాలను ప్రకటించినది.

విద్యామంత్రి శ్రీ రాఘవులు యీ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృత భాషాధ్యయనం ఆవశ్యకతను వివరించారు సంస్కృత భాషాధ్యయనం పట్ల ప్రజలలో శ్రద్ధ కల్పిస్తున్నందుకు సమితిని ఆయన అభినందించారు. సరళ తమ విధి-నులభ పద్ధతి ద్వారా సంస్కృత భాషను లోతుగా చదవడం గొప్పవిజయమేనని మంత్రి అన్నారు. సంస్కృత వ్యాకరణాన్ని పాణినిని-తెలుగులోనికి తర్జుమా చేయించడంలో ప్రభుత్వం సహాయం చేయగలదని ఆయన హామీ ఇచ్చారు.

రెండవజట్టు విద్యార్థుల శిక్షణ తరగతులకు సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ రామన్ ప్రారంభోత్సవం చేసారు.

పండిత ధర్మానందజీ, (వారణాసి) కీ యీ సందర్భంలో సన్మానం చేసారు. పాణిని మహావిద్యాలయం (ఒరిస్సా) మాజీ ప్రిన్సిపాల్ పండిత ఉధిష్ఠర్ మిశ్రాసాక్ అధ్యక్షత వహించారు.

శ్రీ కొట్టూరి సీతయ్యగుప్త అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ డి. నరసింహ ఎ. యాదగిరి నివేదికలు సమర్పించారు. శ్రీ కోవి రామారావు వందన సమర్పణ చేసారు.

నిర్మల్‌లో వన్యమృగ సంరక్షణ ఉత్సవం

ఆదిలాబాదు, అక్టోబరు 15

నిర్మల్‌లో ఆటవీ కార్యాలయ ఆవరణలో ఇటీవల వన్యమృగ సంరక్షణ ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ పి గంగారెడ్డి అధ్యక్షత వహించారు. స్థానిక ఎమ్.ఎల్.ఏ శ్రీ పి. నరసారెడ్డి సభకు హాజరయ్యారు. ఢిల్లీలోని వన్యమృగబోర్డు కార్యదర్శి శ్రీ డి. శేషాద్రి వన్య మృగ సంరక్షణావశ్యకతపై ఉపన్యసించారు.

శ్రీ పి. గంగారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో వేసవికాలంలో అడవులలో అడవి మృగాలకు తగిన ఆశ్రయం, నీటి వసతి, కలుగజేయటానికై ఆటవీ శాఖవారు తగినచర్యలు గైకొనవలసినదిగా పేర్కొన్నారు.

దేవిజినలో ఆటవీశాఖాధికారి మహమ్మద్, అప్జల్ హుస్సేని వందనసమర్పణతో కార్యక్రమం ముగిసినది.

నిజామాబాదు జిల్లా ప్రథమరైతుమహాసభలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, అక్టోబరు 15

నిజామాబాదులో కర్షక సమాజ్ అధ్యర్యాన జిల్లా ప్రథమ రైతు మహాసభలు యీ నెల 20,21 తేదీలలో యిచ్చ[illegible] సభలకు [illegible] భూమాయ్యలు శ్రీ పి. [illegible] అధ్యక్షత వహిస్తారు. నిటిపారుదల శాఖామాత్యులు శ్రీ కిషన్ రెడ్డి ప్రారంభోత్సవం జరిపిస్తారు. ఆహ్వాన సంఘానికి స్థానికులు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు శ్రీ కె.ఆర్. రాజారెడ్డి, (నేర్మెవ్ జిల్లావరిమత్తు) ఉపాధ్యక్షులు శ్రీ యమ్ నారాయణరెడ్డి, (పార్లమెంటు సభ్యులు) ప్రధాన కార్యదర్శి శ్రీ నర్సింహారావు కార్యదర్శి శ్రీ లక్ష్మీచంద్ మా

కుకునూరు యువజన సంఘం ఎన్నికలు

కుకునూరు, అక్టోబరు 15

మెదక్ జిల్లాలోని కుకునూరు గ్రామ యువజన సంఘ వార్షిక సమావేశం ఇటీవల జరిగింది నూతన సంవత్సర కార్యవర్గ సభ్యులుగా కిందివారు ఎన్నికైనారు.

టి రామకృష్ణాచార్యులు (అధ్యక్షులు) బి అంజిరెడ్డి ఉపాధ్యక్షులు బి హన్మంతరెడ్డి (కార్యదర్శి) ఎస్. మాణిక్యరెడ్డి (సహాయ కార్యదర్శి) ఎస్. హన్మంతరెడ్డి (కోశాధికారి) మొహినొద్దీన్ (అదనపు కార్యదర్శి) కె. అయ్య (సహాయ కార్యదర్శి) పాండురంగం (సాంస్కృతిక కార్యదర్శి) టి. దశరథ్ (సహాయ కార్యదర్శి) వి. వెంకటం టి. శ్రీనివాస్ కె. గంగిరెడ్డి. పాండయ్య. జి బాబు సైన్స్. సభ్యులు

దేవరకొండలో దేవీ నవరాత్రులు

దేవరకొండ, అక్టోబరు 15

దేవరకొండలో ఈనెల 4వ తేదీనుండి 12వ తేదీ వరకు శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో నవరాత్రి మహోత్సవ సందర్భంలో ఉదయం 6 గంటల నుండి 12 వరకు ముత్తయిదువ పూజలు, రాత్రి 8 గంటల నుండి మహిళలు, [illegible] ఉదయం 10 గంటలకు అన్నదానం చేయబడుతుంది. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో బాలిక మరణం

విజయవాడ, అక్టోబర్ 15 (ఎ. టి. ఐ)

విజయవాడ నగరంలోని పాతచరం వద్ద మోస్తు సాధ్యమైన అగ్నిప్రమాదం సంభవించి ఒక బాలిక మరణించింది. ఆమె తల్లిదండ్రులు ఉపాసులు చేసి ఒక [illegible] ప్రమాదంలో సంభవించినది.

రాజోలిబండ పథకంక్రింద సాగు కాగల భూముల అభివృద్ధికోసం రుణాలు

కర్నూలు అక్టోబర్ 14

రాజోలిబండ డైవర్షన్ క్రింద కర్నూలు తాలూకాలోని పంచలింగాల, తాండ్రపాడు గొందిపర్తి, చేపమడు గ్రామములలోగల అయకట్టు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు రెండు లక్షల, యిరువది వేల రూపాయలు ప్రత్యేకముగా కేటాయించినట్లు జిల్లా కలెక్టరు మెంటు అధికారి శ్రీ మండలి శ్రీరామమూర్తి తెలియజేశారు.

ఈ స్కీము క్రింద సుమారు మూడు వేల ఎకరముల భూమిని అభివృద్ధి చేయుటకు అవకాశమున్నట్లు అధికారులు ఎకరమునకు తరిగా మారుటకు రూ 400/- ఉరుదడిగా మారుటకు రూ 2804/-లు అప్పు మంజూరు చేయబడును. ఈ కేటాయించిన మొత్తము కర్నూలు భూమి తనఖా బ్యాంకు రైతులకు బదులు రాయ చేయగలదని అయన పేర్కొన్నప్పుడు [illegible] ప్రశ్నలు [illegible]

భద్రాచలం ఆసుపత్రికి విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేత

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, అక్టోబర్ 15

ఎంతో జటిలం మండి విరుద్ధక్షి సరఫరాకు పొమ్ము చెల్లించనందున స్థానిక ప్రభుత్వ పి.పి.ల్ ఆసుపత్రి అంటువ్యాధుల ఆసుపత్రి విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటువారు విద్యుచ్ఛక్తి సరఫరాలు ఆపు చేయడంతో ఆసుపత్రిలోనున్న పేషంట్లు సుమారు 16 రోజుల నుండి చీకటిలోనే గడుపుతూ వస్తున్నారు. అత్యవసరమైన పేషంటులను లాంతలందు చూచుటలో డాక్టరు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు.

సమాచారం సేకరించినమీదట ప్రభుత్వం బడ్జెటు సమోదు చేయనందు వల్ల చాలా కాలంగా పొమ్ము చెల్లించనందున విద్యుచ్ఛక్తి సరఫరా ఆపివేయబడినట్లును, యింత వరకు ప్రభుత్వం సుంజూరు చేయనందుకు, యింకా కొంత కాలం పేషంట్లు చీకటిలో గడిపే పరిస్థితులు వర్తించవచ్చునని తెలుస్తు ఉంది.

డాక్టరు మాత్రం ఎవరి దీపాలు వారు తెచ్చుకోవలసినదిగా పేషంటులను అదే పేర్కొనట్లు కూడా తెలుస్తున్నది.

మెడికల్ అసోసియేషన్ నిజామాబాదు జిల్లాశాఖ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు అక్టోబర్ 15

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాదు జిల్లాశాఖ, సమావేశము యిటీవల జిల్లా అనుపతి అవరణలో జరిగింది. నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా డాక్టర్ పి.పి. రెడ్డి ఉపాధ్యక్షులుగా డాక్టర్ మెహ్మాద్ ఖానీం అలి; గౌరవ కార్యదర్శిగాడాక్టర్ సి జలపతిరావు. గౌరవకోశాధికారిగా డాక్టర్ యల్. ఆర్. లింగా ఎన్నుకోబడ్డారు.

ఒక సైనిక విలేకరి

ఉటాయో అదే పరిస్థితులను సృష్టించి, ఆయా సందర్భాలలో సైనికులు ఏయే చర్యలు తీసుకోవాలో ప్రత్యక్షంగా ఎరుక పరుస్తున్నారు యుద్ధ అంటే ఏమిటో "చవిచూపించుట" అవుతున్న దన్నమాట ఇలాంటి తర్ఫీదు మూలంగా మన సైనికాధికారులూ, జవానూ, ఎంతగానో ప్రయోజనం పొందుతున్నారు ఇటీవల ఈ యుద్ధాన్ని చవిచూపించే శిక్షణను మరింత ముమ్మరంగా వాస్తవికంగా ఇస్తున్నారు. అసలు యుద్ధరంగంలో తట్టుకునేదే వేర్వేరు పరిస్థితులనే, ఇక్కడ కూడా అవసరమున్నంతవరకూ కల్పిస్తూ ఉన్నారు. తర్ఫీదుపొందే జవాన్లూ, అధికారులూ తలదాచుకునేందుకు నేలలో తవ్వుకుని కూర్చున్న గోతులకు అతిసమీపంలోనే శతఘ్నులు పేలుతున్నారు. ఒక మోతాదుకు మించకుండా అపాయకరమైన పరిస్థితులనే సృష్టిస్తున్నారు. దరిమిలా అసలు యుద్ధం అంటూజరిగితే దెదరిపోకుండా ధైర్యంగా నిలబడి పోరునల్పేందుకు ధీటుగా, రణరంగంలో వినిపించే భయానకమైన శబ్దాలనూ, కనిపించే దృశ్యాలనూ, చూపు కన్పించకుండా చేసేటంత ధృఢమయిన పొగనూ, ప్రజ్వరిల్లుతూ పేలుళ్ళ ఫలితంగా కలిగే ప్రకంపనాలనూ, ఇంకా ఇలాంటి పరిస్థితులను శిక్షణ సమయంలోనే కల్పిస్తున్నారు.

వాస్తవిక దృష్టితో ఇప్పే ఈ రకమైన శిక్షణ నివ్వటమేకాక, జవానూ, అధికారులూ, స్వశక్తిపై ఆధారపడటానికి, శత్రువుమీద ఎదురు దెబ్బతీయడానికి, పరిణయిన గమ్యాలు లేనప్పుడు జంతువుల సహాయంతోనో పిపుమీద పెట్టుకునో అత్యవసరమైన అయుధాలనూ ఇతర సామగ్రిని చేరవేయడానికి వాగా అలవాటు పడేట్లుకూడా శ్రద్ధ వహిస్తున్నారు. శకటాల సహాయం లేకుండానే రణరంగంలో రాకపోకలు సాగించడానికి సైనికులు అలవాటుపడేట్లు చూడటమే ఇక్కడ ఉద్దేశం.

ఉన్నతి ప్రదేశాలలో శిక్షణ

హిమాలయసర్వతపంక్తుల పరిరక్షణ బాధ్యతను పురస్కరించుకుని మనసైనిక శిక్షణాధ్యక్షత ఒక కొత్త పోకడపోవలసి వచ్చింది. సూమూలుగా పంజాబ్ రాజస్థానాలలోని పర్వత ప్రదేశాలలోనూ ఎడారి ప్రాంతాలలోనూ ఇచ్చే శిక్షణ కాక, జాగా ఎత్తైన పర్వత ప్రాంతాలలో, దట్టమయిన మంచుతో కప్పబడిన రాళ్లమీదనూ, చెట్లు పుట్టలు అనుద్యమగా ఎడుకలను కొరికివేసే చలిలోనూ హిమాలయ పర్వత ప్రాంతా

చిన్ని మహారాజాను వదులుకోరాదని ఎయిరిండియా నిర్ణయం

బొంబాయి అక్టోబర్ 15 (యుఎన్ఐ)

ఎయిరిండియా వారు తమ ప్రచార చిహ్నంగా ఉపయోగించుకుంటున్న చిన్నిమహారాజా బొమ్మను తొలగించ బోరని ఎయిరిండియా చైర్మన్ శ్రీ జె ఆర్.డి టాటా నేడు ఎయిరిండియా సిబ్బంది వార్షికోత్సవం సందర్భంగా ఆలిండియా రేడియోలో మాట్లాడుతూ చెప్పారు.

మహారాజాబొమ్మ ప్రస్తుత కాలాన్ని సూచించ లేదని. దాన్ని తొలగించాలని కొందరు ఎయిరిండియా కోరారు కాని దానివల్ల ప్రయోజనమున్నదని భావించి దాన్ని అలాగే ఉంచాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

కొత్తగూడెం భూమి తనఖా బ్యాంకు

కొత్తగూడెం, అక్టోబరు 15

కొత్తగూడెం భూమి తనఖాబ్యాంకుకు ఎన్నికలు ఇటీవల జరిగాయి. బ్యాంకు నూతన కార్యవర్గ సభ్యులుగా క్రింది వారు ఎన్నికైనారు.

టి. వెంకటప్పయ్య (అధ్యక్షులు) ఎ హెచ్. కాయ్య (ఉపాధ్యక్షులు; సాంబసివ శేషం (కోశాధికారి) ఎస్. పిచ్చయ్య; టి. రోశయ్య జి పాపయ్య; పి.స్వామి; వి.పి శాస్త్రయ్య ఎ. శివరామ ప్రసన్నయ్య (డైరెక్టర్లు).

అచ్చంపేటలో లైబ్రరీ భవనానికి శంకుస్థాపన

మహబూబ్‌నగర్, అక్టోబర్ 15

హార్టికల్చరు వ్యవహారాల కేంద్ర ఉపమంత్రి (శ్రీ) కె.బి. సుబ్బాయలరావు అచ్చంపేటలో లైబ్రరీ భవనానికు ఇటీవల శంకుస్థాపన చేశారు. ఈ భవనానికి పి రాశంగా వెయ్యి రూపాయలు వసూలైనాయి.

ఈ సందర్భంగా జరిగిన సభకు నిమిత్త అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

నదీజలాల సమస్యకు మధ్యవర్తి పరిష్కారం

జనసంఘకార్యదర్శి జోషి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నెల్లూరు అక్టోబర్ 15

అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి పంపి వెయ్యాలని జనసంఘ నిర్ణయాన్ని పక్షాల వారు శిరసావహించాలని భారతీయ జనసంఘ కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ జగన్నాథరావు జోషి నేడిక్కడ అన్నారు.

ప్రాంతీయోన్మాదాన్ని అరికట్టడానికి ఇదొక్కటే మార్గమని ఏతిశాంతి విశేషకుల గోష్ఠిలో ఆయన ప్రకటించారు.

అదే ప్రాతిపదికపై మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదానికి సహజ కమిషన్ సిఫారసులను ఉభయ పక్షాలు యథాతథంగా ఆమోదించాలని ఆయన సూచించారు.

అధికారభాషా సమస్య గురించి చెబుతూ శ్రీ జోషి హిందీ వ్యతిరేక ప్రదర్శనలు లోకూడా ఉన్నప్పటికీ అక్కడ మద్రాసు రాష్ట్రంలో మాత్రమే తీవ్రంగా ఉన్నదని అన్నారు. ఇదివరకు మద్రాసు లో అధికారంలో ఉన్న ప్రభుత్వం హిందీపట్ల బహిరంగ వ్యతిరేకతను ప్రదర్శించలేదు కాని ప్రాంతీయ భాషాపక్షాలు కూడా అదే వైఖరిని అవలంబించినది ఇప్పుడు డి. ఎం. కె ప్రభుత్వం ప్రాంతీయభాషను పరిపాలనలో యూనివర్సిటీలలో ప్రవేశపెడుతున్నది. వారి హింసావ్యతిరేకతత్వారలో నన్న గిలుతుంది అని ఆయన అన్నారు.

హిందీనిఅంతర్రాష్ట్రవ్యవహారాలలో వాడాలని తమ అభిప్రాయమని అంతమాత్రాన దేశ లో ఇంగ్లీషును నిషేధించాలని తాము అనడంలేదని శ్రీ జోషి అన్నారు

అన్ని భారతీయ భాషలకు సమాన సాంకేతిక పదజాలం ఉండాలన్న భేర్ కమిటీ సిఫారు లను అంగీకరించినట్టయితే భాషా సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చునని ఆయన అన్నారు.

మాధ్యమిక పాఠశాలలో ప్రాచ్యభాషలను బోధించాలని డాక్టర్ రామస్వామిరావు కమిటీచేసిన సిఫార్సుపట్ల శ్రీ జోషి హర్షాన్ని ప్రకటించారు.

శివసేన ఉద్యమాన్ని అణచడానికి చర్యలు

కేంద్రానికి ద్రావిడమున్నేట్రకజగం అభ్యర్థన

మద్రాసు, అక్టోబర్ 15 (యుఎస్ఐ)

బొంబాయిలో కొనసాగుతున్న శివసేన ఉద్యమాన్ని అణచివేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొనేటట్లు చూడవలసినదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ద్రవిడ మున్నేట్రకజగం జనరల్ కౌన్సిల్ నేడు ఇక్కడ జరిగిన సమావేశంలో తీర్మానం చేసింది.

మదురైలో హిందీ ఫిల్ముల ప్రదర్శన నిలిపివేత

మదురై, అక్టోబర్ 15 (యుఎన్ఐ)

విద్యార్థుల హిందీ వ్యతిరేక ఉద్యమం కారణంగా ఇక్కడ రెండురోజులలో హిందీ చిత్రాల ప్రదర్శనాన్ని నిలిపివేయవలసి వచ్చినది.

రాష్ట్రంలో 11 లక్షల రూపాయలకు పైగా ఖాదీ అమ్మకం

భాట్టం శ్రీరామమూర్తి వెల్లడి

విజయవాడ, అక్టోబర్ 15 (పిటిఐ)

ఖాదీ గ్రామపరిశ్రమలలోర్డు తనవద్ద పేరుకొనిపోయిన 60 లక్షల రూపాయలకు పైగా విలువచేయు ఖాదీవస్త్రాల నిల్వల అమ్మకానికి 10 రోజుల ప్రత్యేక అమ్మకం ఉద్యమాన్ని రాష్ట్రంలో ప్రారంభించింది. గడచిన పదిరోజులలో 11 లక్షల రూపాయలకు పైగా విలువచేయు ఖాదీవస్త్రాలనిల్వల అమ్మకం జరిగిందని ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డు అధ్యక్షుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈరాత్రి ఇక్కడ విలేకరులకు వెల్లడి చారు.

ఖద్దరుబట్టలుఖరీదుచేసినవారికి రూపాయికి 20 పైసలు రిబేట్ ఇస్తున్న కారణాన కోస్తాసర్కార్ జిల్లాలలోని వివిధ ఖాదీ భాండార్‌లలో ఖరీదు వస్త్రాల అమ్మకం ముమ్మరంగా కొనసాగిందన్నారు ఒక్క విజయవాడనగరంలోనే ఒకరోజున లక్షా 27 వేల రూపాయలు విలువచేయు ఖాదీవస్త్రాల అమ్మకం జరిగిందనీ, మర్నాడు 90 వేల రూపాయలు విలువచేయు సరుకు అమ్మకమైనదనీ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి చెప్పారు

ప్రాంతీయ భాషలద్వారా యూనివర్సిటీ స్థాయిలో విద్యాబోధన

యంగ్ లెక్చరర్ల సెమినార్ సిఫార్సు

హైదరాబాదు అక్టోబర్ 15 (యు.ఎన్.ఐ)

యూనివర్సిటీ స్థాయిలోవిద్యాబోధనకు రాష్ట్రస్థాయిలో పరిపాలనా వ్యవహారాల నిర్వహణకు ప్రాంతీయ భాషలను ఉపయోగించాలన్న అభిప్రాయాన్ని యంగ్ లెక్చరర్ల సదస్సు వ్యక్తం చేసింది. ఇక్కడ రెండు రోజుల పాటు కొనసాగిన ఈసదస్సు నేడుముగిసింది.

ఆంగ్లభాషస్థానే హిందీనిఅనుసంధాన భాషగాప్రవేశపెట్టాలనిదశలవారీ కార్యక్రమం కేంద్ర బోర్డు భాషగాదీనినిఅమలు పర్చాలని యంగ్ లెక్చరర్ల సదస్సు సిఫార్సు చేసింది. భాషాసమస్య పరిష్కారానికి ఎట్టి మినహాయింపులు లేకుండా త్రిభాషాసూత్రాన్ని అమలు జరపాలని సూచించింది.

ఈ ఉదయం జరిగిన సదస్సు ముగింపు సమావేశానికి హైకోర్టు న్యాయమూర్తి గోపాలరావు ఎక్బోటే అధ్యక్షత వహిస్తూ భాషావిభాగాలన్న దానిని అమలుపరచడానికి నిర్దేశించిన పద్ధతులే ప్రధాన సమస్యగా రూపొందినవన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. భాషలను బోధనకు విధ్యర్థులు సంబంధించిన కేంద్రస్థాయి లోనే ప్రాముఖ్యం యిచ్చి వాటికైన శ్రమ పెరగవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారాయన. ఉన్నత విద్యాస్థాయిలో మిగిలిన పాఠ్య విషయాలపట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలన్నారు.

సాయంత్రం జరిగిన సమావేశానికి డాక్టర్ బి కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తూ టెక్నాలజీ పైన్సు విషయాలను ప్రాంతీయ భాషలలో బోధించడానికి అవకాశం ఉన్నదన్నారు.

సదస్సు ప్రారంభ సమావేశంలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి రాజు మాట్లాడుతూ అధికారభాషగురించి ప్రజలకు తెలియచెప్పడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించి దానిని అమలుపర్చవలసిందని లెక్చరర్ల సెమినార్ నిర్వాహకులను కోరారు.

యంగ్ లెక్చరర్ల సంస్థ అధ్యక్షుడు శ్రీ అరవిందర్ కొరట్కర్ ప్రసంగిస్తూ ఆలిండియా సర్వీసుల పరీక్షల నిర్వహణ విషయం తప్ప మిగతా అన్ని విషయాలపై లెక్చరర్ల సెమినార్ నిర్ణయం గైకొన్నదన్నారు

బి. ఎస్. రెడ్డికి ఢిల్లీ ఆంధ్రుల సన్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (యు ఎస్. ఐ)

"రంగులరాట్నం" చిత్రం నిర్మించి రాష్ట్రపతి రజత పతకాన్ని అందుకున్న దర్శక, నిర్మాత శ్రీ బి ఎస్. రెడ్డికి నేడు స్థానిక ఆంధ్ర సంఘం వారు సన్మానం చేసారు.

క్రికెట్ దళానికి పటౌడి కెప్టెన్

బొంబాయి, అక్టోబర్ 15 (యుఎన్ఐ)

ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ళనున్న భారత క్రికెట్ దళానికి కెప్టెన్‌గా పటౌడి నవాబ్‌ను నియమిస్తూ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినది,

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీస్

మా యెల్లందు కాలరీలో లారీల ద్వారా బొగ్గురవాణాకు, జనరల్ మేనేజర్ సింగరేణికాలరీస్ కంపెనీలిమిటెడ్ పి.ఒ. కొత్తగూడెం కాలరీస్ జిల్లా ఖమ్మం వారి టెండర్లు కోరబడుచున్నవి.

1. 20. 21. 22. 23 24 ఐటెమ్లు యిస్తే మండి ఇల్లందు కాలరీలలోని పి ఎస్.పి. వరకు

టెండర్ ఫారముల ధరలు మొదలగు వాటిని తిరిగి చెల్లించనట్లయితే రు. 1/- చెల్లించి జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పైనతెల్పిన అడ్రసు నుండి పొందవచ్చును.

టెండర్లు జనరల్ మేనేజర్, సింగరేణికాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు 30-10-67 లోపు అందజేయవలెను.

జనరల్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్
కంపెనీ లిమిటెడ్
పి.ఒ. కొత్తగూడెం కాలరీస్
ఆంధ్రప్రదేశ్

కమిషనర్ కార్యాలయం
హైదరాబాద్, మున్సిపల్ కార్పొరేషన్

నెం 21/సి ఎస్ ఎస్/67-68

తేది : 9-10-67

రికాల్ టెండర్ నోటీస్

సమూనాలలో లైబరీ ఆఫీసుల్ పనివేళలు 24-10-67 మధ్యాహ్నం 1-00 గంటవరకు దిగువ తెల్పినవారికి సీలు టెండర్లు అందజేయవలెను, సదరు టెండర్లు హాజరయ్యే టెండర్ దార్ల సమక్షంలో అదేరోజు మధ్యాహ్నం 2-00 గంటలకు తెరుస్తారు.

టెండరుపెంట ధరావతు రు: 500/- చెల్లించిన చలాన్ జతపరుచాలి ధరావతు పైకం కమిషనర్ పేర హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జాన్-మున్సిపల్ ఫండ్స్, పర్సనల్ డిపాజిట్ పద్దుల క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పత్తర్‌గట్టి బ్రాంచిలో చెల్లించవలెను.

ఇదివరలో చెల్లించిన ధరావతుపైకం డిపాజిట్ చెక్కులు, బ్యాంక్ డ్రాఫ్టులు సద్దుబాటుకు అంగీకరించబడు. టెండర్ ఫారాలు మార్చుటకు వీలు లేదు.

ఏ కారణముచూపక ఏ టెండరయిన అంగీకరించుట లేదా నిరాకరించుటకు కార్పొరేషన్ స్థాయీ సంఘం వారు హక్కు గలిగియున్నారు. తెలుపొందిన టెండర్ దారు 30 రోజుల లోపు వస్తువుల సరఫరా చేయాలి.

టెండర్ ఫారాలు రు 2/- చెల్లించి పని రోజులలో ఉదయం 11-00 నుండి 4-00 గంటల వరకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పొందవచ్చును.

డిప్యూటి కమిషనర్.

వాయిదాలపై ట్రాన్సిస్టర్

నెలకు రు.25/- వాయిదాలపై రు. 265/-కరీదు గల జనరల్ మోడల్ "సెమీ 67" 3 బ్యాండ్ ఆల్ వేవ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ హైదరాబాద్.

ROMER AGENCIES
(AB-66) P.O. Box. 1441, DELHI-6

పబ్లిక్ నోటీస్

కాళ్లయింట్ శ్రీ జి. మిత్రా భాగస్వామ్యపు సంస్థ "మైత్రాయన్" మేనేజింగ్ భాగస్వామి హైదరాబాద్ జిల్లా, మేడ్చల్ తాలూకా, కాప్రా గ్రామంలో వున్న పట్టాభూములు సర్వేనెంబర్లు 268 269, 270 లను, హైదరాబాద్ నూర్పు తాలూకా, చర్లపల్లి గ్రామ నివాసి కృష్ణారెడ్డిగారి కుమారుడు శ్రీ పల్లె రాజలింగారెడ్డి మధ్య కొనుటకు నిశ్చయించుకొని 24-8-67న అగ్రిమెంటు వ్రాయించుకొని అడ్వాన్సు పైకం చెల్లించి యున్నాడు.

కాళ్లయింట్ 15 రోజుల లోపు అమ్మకంవ్యవహారం పూర్తిచేయి చుకోదలచినాడు కావున పై అమ్మకం విషయంలో ఎవరికైన ఎట్టి అక్షేపణలున్నయెడల అట్టివారు 26-10-67 లోపు తమవద్దగల డాక్యుమెంట్లతో సహా దిగువ సంతకం చేసినవారితో సంప్రదించవలెను. లేనియెడల అమ్మకం వ్యవహారం పూర్తిచేసుకోబడును.

(ఎ అనంత రెడ్డి)
అడ్వొకేట్
3-4-870, లింగంపల్లి
హైదరాబాద్
ఫోన్: 47100
తేదీ: 14-10-67

అమ్మకం

చిక్కడపల్లి, మెయిన్ రోడ్ పైన, సింధికేట్ బ్యాంక్ ఎదుట దిగువ తెల్పిన విస్తీర్ణములలోగల ప్లాట్లు, ఒక రెండు తక్కువ బంగ్లా అమ్మకానికి గలవు.

2 ప్లాట్లు (వరిది; 475 చ.గజములు.
2 ప్లాట్లు (వరిది: 270 చ.గజములు.
2 ప్లాట్లు (వరిది: 180 చ.గజములు.

రెండు మహల్ బంగ్లా సుమారు 60 000 చదరపు అడుగులలో నిర్మించి సిమెంటు మొసాయిక్ పేవుకులు విశాలమైన గదులు, పెద్దవి నివాసాలతో స్వాధీనానికి ఖాళీగావున్నది. 19 000 చ అడుగుల ఖాళీస్థలం కూడాగలదు. పెద్ద ఆఫీసులకు లేదా బోర్డింగ్ అండ్ లాడ్జింగులకు తగియున్నది.

సాయంత్రం 5.00 నుండి 7.00 గంటలమధ్యన వ్యక్తిగతంగా సంప్రదించండి:
ఫోన్: 55685. (BAP)

8వ తరగతి (ఇ ఎస్.ఎల్ సి) పరీక్షకు

అడ్మిషన్

మీరు 1968 మార్చి (ఇ. ఎస్. ఎల్. సి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 8 వ తరగతి ప్రయివేటుగా పరీక్షలో ఉత్తీర్ణులగుటకు సదవకాశం

ఏ యోగ్యత అవసరంలేదు వయస్సు పరిమితి లేదు

బాల, బాలికలు మరి బాలికల్విద్యారా పరీక్షలో ఉత్తీర్ణులైన ఉస్మానియా మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరు కావచ్చును

మీడియంలు: తెలుగు, ఇంగ్లీషు ఉర్దూ, హిందీ

వేళలు: ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం

వెంటనే చేరండి: సీట్లు పరిమితం.

జిల్లాలు, గ్రామాలలోని విద్యార్థులకు పోస్టల్ ట్యూషన్, ఎఫిలియేషన్ గలదు.

వివరాలకు రు. 1/- మనియార్డరు చేయండి

1968 ఉస్మానియా మెట్రిక్

బాలుర సెషన్‌లో అడ్మిషను గలవు. మధ్యాహ్నం 1-00 నుండి 5-00 గంటలు. బాల బాలికలకు సాయంత్రం తరగతులు గలవు.

తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ మీడియము

ఏ. బి. ట్యూటోరియల్ కాలేజ్
ట్రూప్ బజార్ - హైదరాబాద్-1

6 %

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు బాండ్లు, 1979

రు: 200 లక్షలు

(వడ్డీ, అసలు చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీ నిచ్చింది)

ఇండియన్ ట్రస్ట్స్ చట్టం ప్రకారం యీ బాండ్లు ట్రస్టీ సెక్యూరిటీలుగా పుట్టవి మరియు ఇన్సూరెన్స్ చట్టం, బ్యాంకింగ్ కంపెనీల చట్టం అవసరాలకు కూడా సెక్యూరిటీలు అమోదించబడినవి

ఇచ్చే ధర: 98.00 శాతం

23-10-1979 అక్టోబర్ 23కు ఎడుదల చేయబడును.

చందాలు, నగదు లేదా చెక్కుల రూపంలో 23 10-67 నుండి తీసుకోబడును. అయితే సుమారు: 200 లక్షలు చందా పూర్తయిన వెంటనే, మరియు ఏ విధంగానైనా 28.10.67తో చందాలు తీసుకొనుట ముగించబడును.

దరఖాస్తులు (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు పనిచేయుచున్న చోట్ల మరియు బొంబాయి, మద్రాసులలోను (బి) ఢిల్లీ, కలకత్తా బెంగుళూర్ లలోను మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు పనిచేయని ప్రదేశాల్లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను (సి) పైన పేర్కొన్న ఎ మరియు బి లు పని చేయని ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ సబ్ ట్రెజరీలలోను తీసుకోబడును.

ఇచ్చే నిబంధనల తెల్పు ప్రకటన కాపీలు మరియు దరఖాస్తు ఫారాలు పైన తెల్పిన కార్యాలయాలన్నిటిలోను మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని సబ్ ట్రెజరీలలోను మరియు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అన్ని కార్యాలయాలలోను లభిస్తాయి

సంతానని రోధక శస్త్ర చికిత్సలను వ్యతిరేకిస్తూ ముస్లిం సదస్సు తీర్మానం

న్యూఢిల్లీ అక్టోబర్ 15 (పి.టి ఐ)

హజ్రత్ ఖాజా మొయినుద్దీన్ చిస్తీ ఉర్సు సందర్భంగా అజ్మీర్ లో సమావేశమైన ముస్లిమ్ యాత్రికులు నిర్బంధ సంతాన నిరోధక శస్త్రచికిత్సలను వ్యతిరేకిస్తూ నిన్న ఒక తీర్మానం చేశారు. గర్భస్రావాన్ని చట్టసమ్మతం చేయాలన్న ప్రతిపాదనను కూడా వారు వ్యతిరేకించారు.

ముస్లిములకు సంబంధించిన శాసనాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని, నలుగురు భార్యలను పెళ్లాడటానికి ముస్లిములకుగల హక్కును ప్రభుత్వం తొలగించరాదని ఆ సమావేశం తీర్మానించినది. ఈ చర్యలన్నీ ఇస్లామ్ మతానికి విరుద్ధమని స్పష్టంచేసినది.

ప్రస్తుతం బ్రాయిల్ ఆక్రమణలో ఉన్న బైతుల్ మొకద్దస్ (మొదటి కాబా) ను తిరిగి ముస్లిములకు ఇప్పించాలని ఆ సమావేశం భారత ఆధ్యక్షురాలు ప్రధాన ప్రభుత్వాలను కోరుతూ మరో తీర్మానం చేసినది.

బి. బి. సీళ్ళ అమ్మకం ఉద్యమం

హైదరాబాదు అక్టోబర్ 15

18వ టి. బి. సీళ్ళ అమ్మకం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 19న ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంలో 19వ తేదీ సాయంత్రం 4 గంటలకు సుల్తాన్ బజార్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో సర్వాంగసుందరమైన సభకు రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ అధ్యక్షతవహిస్తారు. సభలో మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 17వ టి. బి. సీళ్ళ అమ్మకంలో విజయం సాధించినవారికి యోగ్యతా పత్రాలను బహూకరిస్తారు.

విశాఖ పట్నంలో ఊరేగింపులు సభలపై నిషేధాజ్ఞలు

విశాఖపట్నం, అక్టోబర్ 15 (పిటిఐ)

విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లోని వాల్తేర్ విశాఖపట్నం ప్రాంతాలలో రేపటి నుండి మూడు రోజులపాటు పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఊరేగింపులు జరగకుండా ఒరిపరాదని ఆదేశిస్తూ పోలీసు చట్టంలోని 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను జారీ చేశారు.

దసరా సెలవుల అనంతరం కేవు కాలేజీలు తెరవడం ప్రారంభమవుతున్న కారణాన ముందు జాగ్రత్తలోనం అధికారులు చర్య కైకొన్నట్టు తెలుస్తున్నది.

సమ్మెనిస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ అనుబంధ కళాశాల విద్యార్థులు నిన్న యూనివర్సిటీ ఆవరణలో సమావేశం అయ్యారు. కాలేజీ యాజమాన్యానికి నిన్న పట్టిన పరిస్థితి గురించి వివరించారు. ప్రిన్సిపాల్ తమ ఉద్యమానికి ఈరోజు వాళ్ళ పరిస్థితి అర్థంచేసుకుని అనుకూలంగా వ్యవహరించి ఉండవలసిందని అభిప్రాయపడ్డారు. కొన్నిచోట్ల కాలేజీ ప్రిన్సిపాల్ కాలేజీ యాజమాన్యానికి తమ పరిస్థితి తెలిపారు.

యూనివర్సిటీ అన్ని పాస్టులకు ఎవరికి నచ్చిన రీతిలో వాటిని కుదించడానికి అధికారులు తమకు అవకాశం కల్పించాలని ఆయన చెప్పారు.

ఈ సమ్మెతరం మూడవ డిగ్రీ కాలేజీలో [illegible] ప్రవేశ పరీక్షలు వ్యతిరేకిస్తూ [illegible] విద్యార్థులు [illegible] కాలేజీలు [illegible] ఆందోళనలు నిర్వహించారు.

ధర్మచక్రప్రవర్తన దినోత్సవం

హైదరాబాదు అక్టోబర్ 15

[illegible] ఈ నెల 19వ తేదీన ఇక్కడ ధర్మచక్రప్రవర్తన దినోత్సవం జరగనుంది. ఈ సందర్భంలో బుద్ధవిద్యాలయంలో జరిగిన సభకు శ్రీ [illegible] అధ్యక్షత వహించారు.

[illegible]

గుజరాత్ స్వతంత్ర హోరీ అధ్యక్షుడుగా పటేల్ ఎన్నిక

అహ్మదాబాద్ అక్టోబర్ [illegible]

[illegible]

జాయ్ మా ఊరొచ్చిందండోయ్

బహు శ్రేష్ఠమైన ఐస్ క్రీములు ప్రతిదినం మీ కోసం

బొంబాయి, బెంగుళూరు నుండి విమానం మీద రవాణా



జాయ్, ఊరూర జనాన్ని నోరూరించి, యిప్పుడు మీ కుటుంబ, మిత్రసమేతంగా విమ్మానందింప నేయవచ్చింది.

శుద్ధమైన, ఆరోగ్యమైన పాలతో, పుష్టికరమైన అంశాలను కలిపి తయారు చేయబడిన ఉత్కృష్ట రకమైన జాయ్‌లోను మీ విత్తమునకు దగిన అత్యుత్తమ విలువ దొరుకుతుంది. గుర్తుంచుకోండి. ఎంచుకోవానికి 63 జాయ్ రకాలున్నాయి! లక్షలాది జనులతో మీరూ తిల్లుమనే దాని చల్లని ఆనందాన్ని పంచుకోండి — జాయ్ ఐస్‌క్రీములు ఈ రోజే కొని రుచి చూడండి!

JOY
జాయ్ ఐస్ క్రీమ్స్

పార్టీలకు, వివాహాలకు, క్లబ్లు, కాలేజీలలో పార్టీలకు కావాలంటే, హైదరాబాదు, విశాఖపట్నాలలో జాయ్ డిస్ట్రిబ్యూటర్లను కలుసుకోండి. అడ్రసు:

మెసర్స్
లక్కీ ట్రేడర్స్
సనా హౌస్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 44781/51385

NAS

నేడే చూడండి!!

శేఖర్ ఫిల్మ్స్
భీమావిజయం
శోభన్‌బాబు, జయలలిత, కాంతారావు, టి.వి.రాజు
శీష్ మహల్ అమీర్ పేట
ఆటలు 2-30, 6.00, 9.30
దివ్యదృష్టి రతిక్ష

నేడే చూడండి!!
డి.బి.యస్ ఫిల్మ్స్
ప్రైవేటు మాష్టారు
శోభన్‌బాబు, కె.విశ్వనాథ్, జయప్రద, మహదేవన్
దర్శకత్వం

బసంత్ - హైదరాబాద్
శ్రీదుర్గాకళామందిర్
వరంగల్
రోజూలు ఆటలు: 2.30, 6.00, 9.30

నేడే చూడండి! నేడే చూడండి!!
పి. ఎ. పి. వారి
మనుషులుమమతలు
దర్శకత్వం: ప్రత్యగాత్మ
సంగీతం: టి. చలపతిరావు
కాంతారావు, వాగ్దేవి, రావు, జగ్గయ్య, సావిత్రి, జయలలిత, గుమ్మడి, రమణారెడ్డి, వగైరా.
రాజేశ్వర్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
-నవయుగ

26వ సంయుక్త వారం



అప్సర లాల్ దర్వాజ
విజయలక్ష్మి - అమీర్ పేట శాయ్ - బోలారం
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

14వ సంయుక్త వారం



A.S.R. ఆంజనేయులు సమర్పించు సురేష్ కంబైన్స్
శ్రీకృష్ణార్జున
అర్జునుగా నాగార్జున
నిర్మాత: K.S. ప్రకాశ్‌రావు దర్శకత్వం: D. రామానాయుడు
అశోక్ - హైదరాబాద్ చిత్రాంజలి - రాజేంద్రనగర్
రోజూ 3 ఆటలు: 2.15, 6.00, 9.30 (సికింద్రాబాద్)

నేడే చూడండి! నేడే చూడండి!!



శ్రీకృష్ణావతారం
దీపక్ - హైదరాబాద్ అలంకార్ - హైదరాబాద్
రామా అశోక్
సుందరి

ఇండియా సందర్శనకు బల్గేరియా ప్రధాని యివకోవ్ అంగీకారం

సోఫియా (బల్గేరియా) అక్టోబర్ 16 త్వరలో భారతదేశం సందర్శించవలసిందిగా ప్రధాని ఇందిరాగాంధీ అందజేసిన ఆహ్వానాన్ని బల్గేరియా ప్రధాని టోడోర్ యివకోవ్ ఆమోదించారు.

ఉభయదేశాల ప్రధానులు నిన్న చర్చలు జరిపిన సందర్భంలో శ్రీమతి ఇందిరాగాంధీ పై విధంగా ఆహ్వానాన్ని అందజేయడం యివకోవ్ ఆమోదించడం జరిగింది.

సోఫియా, నియా, నియత్నామ్ మొదలైన సమస్యలపై ఉభయ ప్రధానులు చర్చలు జరిపారు.

సోఫియాతో ఇండియా ప్రత్యేక రాయబారిని నియమించాలని బల్గేరియా ప్రధాని భారత ప్రధానికి సూచించారు.

ఇండియాకు ఇప్పుడు సోఫియాలో ప్రత్యేక రాయబార లేదు. రుమేనియాలోని భారత రాయబారే బల్గేరియాకు కూడా రాయబారిగా వ్యవహరిస్తున్నారు.

ఊరేగింపు జనంలోకి లారీ చొచ్చుకురాగా పదిమంది మరణం

కిటో, అక్టోబర్ 16 (పి.టి.ఐ)

నిన్న రాత్రి ఇక్కడ దుర్గి విగ్రహం ఊరేగింపులోకి ఒక లారీ చొచ్చుకు వచ్చిన సంఘటనలో పదిమంది మరణించారు.

నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో మరణించారు.

తీవ్ర గాయాలతో పద్నాలుగుమంది ఇంకా ఆస్పత్రిలో ఉన్నారు. ఇందులో ముగ్గురి పరిస్థితి ప్రమాదంగా ఉన్నది.

కోపోర్ కిక్కు తైనజనం లారీని తగుల పెట్టారు. డ్రైవరు పరారైనాడు.

ఉత్తరప్రదేశ్‌లో మరో ఐక్యసంఘటన ఏర్పాటుకుయత్నాలు

పి. యస్. పి. రిపబ్లికన్ పార్టీలతో ఎస్. ఎస్. పి., కమ్యూనిస్ట్ నాయకుల చర్చలు

లక్నో, అక్టోబర్ 16 (యు.ఎన్.ఐ)

విశాల ప్రాతిపదికపై ఉత్తర ప్రదేశ్‌లో ఐక్యసంఘటనను ఏర్పాటు చేసే నిమిత్తం ప్రజాసోషలిస్టు, రిపబ్లికన్ పార్టీల నాయకులతో ఎస్.ఎస్.పి మితవాద కమ్యూనిస్టు నాయకులు నేటి అర్ధరాత్రి చర్చలు జరిపారు.

ఎస్.ఎస్.పి. మితవాద కమ్యూనిస్టు పార్టీలఅగ్రనాయకులు ఆంతకుముందు సమావేశమై ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గం నుండి తమ పార్టీల ప్రతినిధులు వైదొలగాలని నిర్ణయించారు.

ఆనిర్ణయం ప్రకారం రెండు పార్టీలకు చెందిన ఏడుగురు మంత్రులు రేపు సాయంత్రం తమ రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్‌కు సమర్పించవలసి ఉన్నది.

మారిన పరిణామాలపై చర్చించడానికి ముఖ్యమంత్రి ఆయన సహచరులైన జనకాంగ్రెస్ మంత్రులు ఇంకా సమావేశం జరుపుతూనే ఉన్నారు.

ఎస్.ఎస్.పి., కమ్యూనిస్టు పార్టీల సంయుక్త ప్రకటన

ప్రస్తుత కల్లోల పరిస్థితిలో అవలంభించవలసిన విధానంపై కమ్యూనిస్టు పార్టీ, ఎస్.ఎస్.పి.కి అంగీకారం కుదిరిందని ఈ రెండు పార్టీల నాయకులు నేటి సమావేశం ముగిసిన తరువాత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆరుంపావు ఎకరాలకంటె తక్కువ భూకమతాలపై భూమిశిస్తును ఈఖరీఫ్ పంటకాలంనుండి శాతం తగ్గించడం, నిర్బంధంలోనున్న ప్రభుత్వోద్యోగుల నాయకుల విడుదల, గత జూలై 12వ తేదీన పెట్టిన కేసుల ఉపసంహరణ, భూమిలేని పేదలకు హరిజనులకు మిగులు భూములను పంపిణీ చేయడ లోగల సాధకబాధకాలను ఈ సమావేశంలో చర్చించినట్లు ఈ ప్రకటన తెలియజేసింది.

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలో సంక్షోభ సమస్యేదీ లేదని ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ ఒక వైపు చెబుతున్నప్పటికీ కార్మికశాఖ మంత్రి శ్రీ ప్రభునారాయణ్ సింగ్ (ఎస్. ఎస్. పి) సంక్షోభం ఏర్పడినదని గట్టిగా చెబుతున్నారు.

ఈ సంయుక్త పోలీసు పార్టీ సమితి నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, భూమిశిస్తు సమస్యపై ముఖ్యమంత్రితో ఇంకా చర్చలు జరపడం గురించి తమపార్టీ ప్రయత్నం చేయడమనే సమస్యే లేదనిచెప్పారు.

ఈ సమస్యపై ఏమాత్రం రాజీ పడడానికి అవకాశం లేదని, దీనిపై ఇక నిర్ణయం గైకొనవలసినది ముఖ్యమంత్రి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

మంత్రివర్గంనుండి వైదొలగిన తరువాతకూడా చరణ్ సింగ్ ప్రభుత్వానికి మద్దతును కొనసాగించడం గురించి ఎస్.ఎస్.పి ఇంకా తుది నిర్ణయం గైకొనలేదని ఆయన చెప్పారు. అక్టోబర్ 27వ తేదీన ఆగ్రాలో జరగనున్న రాష్ట్ర పార్టీ మహాసభలో ఈ విషయంపై నిర్ణయం జరుగుతుందని ఆయన చెప్పారు.

మధ్యంతర ఎన్నికలకు సంసిద్ధత

ఈ మంత్రివర్గంలోని ఇతర పార్టీలు కూడా సమ్మతిస్తే మధ్యంతర ఎన్నికలు జరిపించడానికి తనపార్టీ సంసిద్ధంగా ఉన్నదని ఆయన చెప్పారు.

రేపు నగరానికి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ రాక

హైదరాబాద్ అక్టోబర్ 16 (యు.ఎన్.ఐ)

ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ ఎల్లుండి (17వ తేదీ) ఇక్కడికి వస్తారు.

నగరంలో వైమానిక దళానికి చెందిన వివిధ సంస్థలను వైమానికదళ ప్రధానాధికారి సందర్శిస్తారు.

నూనె గింజల ఉత్పత్తిలో రైతులకు తోడ్పాటు

వ్యాపారులకు మంత్రి వి. బి. రాజు విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 16 (పి.టి.ఐ)

ఉత్పత్తిదారులు, వస్తువులను విని యోగానికి సిద్ధపరచే పారిశ్రామిక వేత్తలూ, వాణిజ్యవర్గంవారు చిల్లర వర్తకులు యావన్మందీ నేటి ఆర్థిక వ్యవస్థలో తమ పాత్రను గుర్తించి పరస్పర సహకారంతో క్రమశిక్షణాయుతమైన రీతిలో వర్తించవలసిన సమయం ఆసన్నమైనదని సివిల్ సప్లైస్ మంత్రి శ్రీ వి.వి. రాజు విజ్ఞప్తిచేశారు.

ఆహార కార్పొరేషన్ ప్రభుత్వము నిర్వహించవలసిన బాధ్యతలను గుర్తించాలని ఆయన చెప్పారు.

చమురు చమురుగింజల వ్యాపారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

మరొకవైపు సంబంధిత శాఖలు ఉండకూడదు అనుకుంటే గతించాయి ఒకరు మరొకరిపై ఆధారపడవలసిన పరిస్థితి నానాటికీ అధికమవుతున్నది. ఆ వాస్తవాన్ని గుర్తించాలని శ్రీ రాజు అన్నారు.

చక్కెర పరిశ్రమకునుంచి ఎరువులు మొదలైన వాటిని సరఫరా చేయడం ద్వారా రైతులకు చమురు వ్యాపారులు తోడ్పడాలి తద్వారా చమురు గింజల అధికోత్పత్తి సాధనలో సహకరించాలని మంత్రికల మార్గాలను ఈ సమావేశం పరిశీలించాలని ఆయన చెప్పారు.

అధిక రాబడినిచ్చే చమురు గింజలను ఉత్పత్తి చేయడానికి తరి భూములలో వాటిని పండించడానికి సంబంధించిన పథకాన్ని దూకుడుగా చేపట్టాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ జి.ఎస్ చౌనాలియా ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ సూచించారు.

అంతకు ముందు శ్రీ కట్టాడియా స్వాగతం చెప్పుతూ నేలశనగ ధరల్ క్వింటాలుకు 115 రూపాయల కంటె తగ్గకుండా చూడాలని విజ్ఞప్తి చేసారు.

నగరంలో నేడు

డాక్టర్ రామమనోహర్ లోహియా మృతికి సంతాపం ప్రకటించడానికి సాయంత్రం 7 గంటలకు సుల్తాన్ బజార్ క్లాక్ టవర్ వద్ద స్మారక సభజరుగుతుంది.

• • •

ఆల్వాల్‌లోని శ్రీ వేంకటేశ్వరాలయంలో శ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామిజీ అధ్యక్షతన రాత్రి 8 గంటలనుండి మహా సంకీర్తన కార్యక్రమం జరుగుతుంది.

గువేరా మరణంపై విరుద్ధ వార్తలు

బ్యూనస్ ఐర్స్, (అర్జెంటైనా) అక్టోబర్ 16 (ఎ. పి)

బొలీవియా సైనికులతో గత ఆదివారం నాడు జరిగిన ఘర్షణలో అనుచరులైన గెరిల్లా వీరుడు తమసోదరుడైన ఎర్నెస్టో చెగువేరా కాదని బొలీవియా నుండి తిరిగి వచ్చిన రాబర్ట్ గువేరా ప్రకటించారు.

"నా సోదరుడు ఇంకా జీవించే ఉన్నారు" అని ఆయన చెప్పారు.

గువేరా తండ్రికూడా వ్రతిశా విలేకరుల గోష్ఠిలో పై విధంగా పలికటించారు.

అయితే అర్జెంటైనా ప్రభుత్వం మాత్రం ఆ వాదనలతో ఏకీభవించలేదు. బొలీవియా ప్రభుత్వం చూపిన గెరిల్లా వీరుని మృతదేహం ఆ దేశపు అమెరికా విప్లవయోధునిదేనని బొలీవియాలోని తమ అధికారులు తెలిపినట్టు అర్జెంటైనా విదేశాంగమంత్రి చెప్పారు.

ఆ విప్లవ యోధుని శరీరం నుండి బొలీవియా ప్రభుత్వం భంగించిన ప్రతిలో సోలిచూపే నిమిత్త ఆయన వేలిముద్రకల అనవాళ్ళను తీసుకుని అర్జెంటైనా పోలీసు బృందం బొలీవియా వెళ్ళింది అనుచరులైన గెరిల్లా వీరుడు గువేరాయేనని ఆ బృందం ధృవపరచిందని అర్జెంటైనా విదేశాంగమంత్రి చెప్పారు.

ఆ వేలి ముద్రలు పట్టి గువేరా మరణించినట్లేనని అమెరికా అధికారులు కూడా వాషింగ్టన్‌లో అన్నట్టు రాయిటర్ నివేదించింది.

ఇదిలా గువేరా వృత్తి హస్తాను అధికారులు నిరాకరించారు.

తాను వివరించిన దానిని బట్టి బొలీవియా ప్రభుత్వం చూపిన భౌతిక కాయం తమ సోదరునిది కాదని బ్యూనస్ ఐర్స్ వస్తూ టూకుమాన్ వద్ద రాబర్ట్ గువేరా చెప్పారు.

ఈ విషయంలో బొలీవియా ప్రభుత్వం చక్కగా నాటకం ఆడుతున్నదనీ అయితేదానిని వాస్తవంగా నిరూపించలేదని ఆయన అన్నారు.

ఎర్నెస్టో గువేరాదని చెపుతున్న భౌతిక కాయాన్ని ఈవరకే దహనం చేశామని చెప్పి వేలిముద్రలతో పోటోలతో అసలు మా తన్నే అర్జెంటైనా నిపుణులకు చూపినట్టు రాబర్ట్ గువేరా చెప్పారు. అందువల్ల అర్జెంటైనా బృందం భయభ్రాంతంగా అనవాలు పట్టే అవకాశం లేకపోయిందని రాబర్ట్ గువేరా చెప్పారు.

ఆ కాయాన్ని తాము చూడకుండా బొలీవియా అధికారులు అడుగడుగునా ఆటంకాలు కల్పించారనికూడా ఆయన చెప్పారు

క్యూబా విప్లవ నాయకుడు చెగువేరా మరణించి ఉండరని గయానా ప్రతిపక్ష పార్టీ నాయకుడు కార్యదర్శి శ్రీమతి జానెట్ జగన్ అన్నట్టు జార్జిటౌన్ నుండి పి. టి. ఐ విలేకరి వస్తున్నారు

నిజంగా గువేరా మరణించి ఉంటే బొలీవియా ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా అయిన మృతదేహాన్ని అందరూ చూసే సర్దుబాటుగా ఏర్పాటు చేసి ఉండేది దానికి బదులు ఏదో హడావుడిగా తమ వద్దగల భౌతిక కాయాన్ని బొలీవియా ప్రభుత్వం దహనం చేయించినదని దానినిబట్టి అయన మరణించి ఉండరని బోధపడుతున్నదని శ్రీమతి జగన్ అన్నారు.

యు. పి. మంత్రుల రాజీనామా

(1వ పేజీ తరువాయి)

నిన్న ఢిల్లీలో ప్రకటించడంపట్ల ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ ఆశ్చర్యం తెలియజేశారు.

భూమిశిస్తును రద్దుచేయడం ఆచరణ సాధ్యం కాదనడం అలాడించి. దానిని ఈఖరీఫ్ పంట కాలంనుండే అమలు జరపాలనే నిర్ణయమేమీ జరగలేదని శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

ఎస్.ఎస్.పి. కోరికను అంగీకరించక పోతేవచ్చే అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్‌తో కలసి పోటుచేస్తామన్న శ్రీ జోషి బెదరింపు గురించి పస్తావిస్తూ ఆవిషయంలో తనకు భయమేమీ లేదని ఆయన చెప్పారు. ఎస్.ఎస్.పి. మిత్రుల మాటలను విశ్వసించి మంత్రివర్గంలో చేర్చుకొన్నారని ఆయన అన్నారు.

ప్రభుత్వాన్ని పడగొట్టడానికి 40 45 మంది అవసరంలేదు. 10. 12 మంది గట్టిగా తలచుకున్నా అది పడిపోతుందని తెలుసునని శ్రీ చరణ్ సింగ్ చెప్పారు.

ఇతరపరకూటాలు ప్రతికూలంగా ప్రకటనలు చేయలేదని, అపార్థాలు రాకుండా ఉండడానికే అలా చేశానని అవసరమైతే తరువాత తాను సమగ్రంగా ఒక ప్రకటన చేస్తానని ఆయన చెప్పారు.

ఆందోళన కుద్యమించగలమని ఎస్. ఎమ్ జోషి ప్రకటన

చరణ్ సింగ్ మంత్రివర్గంనుండి తమ పార్టీ మంత్రులు వైదొలగడం "స్వాతంత్ర్యోద్యమ సాంప్రదాయాలకు అనుగుణమైన చర్య" అని ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ యస్. యమ్. జోషి అభివర్ణించారు.

యు. పి. లో ఏడుగురు రాజీనామా చేయడంపై ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడిన ఆరు మాసాలలో భూమిశిస్తును రద్దు చేస్తామని తమ పార్టీ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిందని తమ పార్టీ సభ్యులు కార్యకర్తలు పాదలాడిమంది ఈ సమస్యపై యు.పి. లోను ఇతర ప్రాంతాలలోను అరెస్టు అయివారని ఆయన చెప్పారు.

ఈ సమస్యపై శ్రీ చరణ్ సింగ్ అవలంబిస్తున్న వైఖరి దృష్ట్యా ఇతర అభ్యుదయ కాముక శక్తులతో కలసి ప్రజాభిప్రాయ సమీకరణకు ఉపక్రమించడం మొక్కటే ఇప్పుడు తనకు మిగిలిన మార్గమని ఆయన అన్నారు.

"చరణ్ సింగ్ రాజీనామా చేయాలి"

తమపార్టీ మంత్రులు మంత్రివర్గం నుండి వైదొలగడం కారణంగా ఉత్తర ప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికలు జరగవలసివస్తే తాను పోటీచేయగలనని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ నేడు ఢిల్లీలో చెప్పారు.

ఎస్.వి.డి కార్యక్రమాన్ని అమలు జరపడంలో విఫలుడైనందువల్ల శ్రీ చరణ్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర అసెంబ్లీని వెంటనే సమావేశపరచాలని కోరుతూ శ్రీ చరణ్ సింగ్‌కు లేఖ వ్రాశానని ఆయన చెప్పారు.

ఆరుంపావు ఎకరాలకు తక్కువగా భూకమతాలపై శిస్తును రద్దుచేయాలని కోరుతూ అసెంబ్లీ సమావేశం ప్రారంభమైన వెంటనే తన పార్టీ తీర్మానాన్ని ప్రతిపాదించగలమని ఆయన చెప్పారు. ఈతీర్మానాన్ని అసెంబ్లీలోనివారిలో మూడువంతులు సభ్యులు సమర్థించగలరని విశ్వసిస్తున్నానని శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు.

ఎస్.ఎస్.పి. సంయుక్త విధాయక దళంలోనే ఉన్నప్పటికీ చరణ్ సింగ్ మంత్రివర్గానికి మద్దతునివ్వడమనేప్రసక్తి ఇక లేదని ఆయన స్పష్టంచేశారు.

ఎస్ వి.డి. మంత్రి వర్గం రాజీనామా చేసినా ఈపరిస్థితిలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నించదనే తాను గట్టిగా నమ్ముతున్నట్లు శ్రీ రాజ్‌నారాయణ్ చెప్పారు.

యు పి మంత్రివర్గంనుండి రాజీనామా చేసిన మంత్రులను ప్రత్యేకంగా మితవాద కమ్యూనిస్టు మంత్రులను ఎస్ ఎస్ పి. కార్యదర్శి శ్రీ రామ్‌సేవక్ యాదవ్ నేడు అభినందించారు.

ఇది "సాహసోపేతమైన చర్య" అని ఆయన అభివర్ణించారు.

ఎస్. వి. డి. ఆమోదించిన 18 అంశాల కార్యక్రమాన్ని అమలు జరపలేక పోయినందున శ్రీ చరణ్ సింగ్ రాజీనామాచేయాలని ఆయన కోరారు.

జనసంఘ నాయకుని విమర్శ

ఎస్. ఎస్. పి. మితవాద కమ్యూనిస్టు పార్టీలు "రాష్ట్ర ప్రజల శ్రేయస్సు విస్మరించా"యని సంయుక్త విధాయక దళ్ చీఫ్ విప్ శ్రీ ప్రతాప్ నారాయణ్ తివారీ (జనసంఘ్) నేడు ఆరోపించారు.

ఈ మంత్రులు రాజీనామా చేయడం "దురదృష్టకరం" అని ఆయన అభివర్ణించారు. మంగళవారంనాడు సమావేశం కానున్న దళ్ సమన్వయ సమితి నిర్ణయాలు తెలిసే వరకూ వారు ఓపికపట్టి ఉండవలసిందని అయన అన్నారు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ "రాజ్యాంగ విధాయక" అస్థిరతకు కారణమయిన కాముక వర్గాలన్నిటికి బాధ కలిగిస్తున్నవని. ఈ పరిస్థితిలో రెండు పరస్పర పార్టీలు మంత్రివర్గంనుండి వైదొలగడం వాంఛనీయమని యు పి. హిందమజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ విమల్ కుమార్ వ్యాఖ్యానించారు.

నేడే చూడండి! నేడే చూడండి!!
రాజలక్ష్మి ప్రొడక్షన్స్

పదిరోజులు
కొత్తప్రింటు
సమర్పణ: విశిష్ట దర్శకులు
ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి
ప్రభాత్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30
అక్టోబర్ 21 నుండి: ఎనిమిదోవారం సక్సెస్
(ఈ పోస్టర్ కలర్, సినిమాస్కోప్)

6వ సంయుక్త వారం



అక్టోబర్ 6 నుండి
జెమినీవారి
దౌరత్
పద్మిని, ప్రాణ్, రాజేష్‌ఖన్నా, నాజిమా, లలితాపవార్, ఒ. పి. రల్హన్
జమరుద్ - హైదరాబాద్ | ఆషా - శాలిబండ | అజంతా - సికింద్రాబాద్
నేడు. 3 ఆటలు: 3-15, 6-30, 9-30
ప్రముఖ జిల్లా కేంద్రాలలో

నేడే చూడండి నేడే చూడండి

రీగల్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు 3-00, 6-30, 9-30
దివ్యదృష్టి రతిక్ష

నేడే చూడండి! నేడే చూడండి!!



సాగర్ - హైదరాబాద్ అలంకార్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు. 2-30, 6-00, 9-30
దివ్యదృష్టి రతిక్ష

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devikoad, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal M.E.E Editor: Gora Sastry.